News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :224 | ఖమ్మం | బుధవారం సెప్టెంబర్ 24, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## తిరుమల శ్రీవారికి విలువైన కానుక సమర్పించిన తెలంగాణ ఎంపీ



- శ్రీవారికి రూ.60 లక్షల విలువైన స్వర్ణాభరణం సమర్పణ
- 535 గ్రాముల బరువున్న స్వర్ణాభరణం
- రంగనాయకుల మండపంలో ఆభరణాన్ని స్వీకరించిన అధికారులు
- వివరాలు వెల్లడించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

వివరాలు 2లో..



## ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా
# మేడారం ఆలయం

### రాతి కట్టడాలతోనే నిర్మాణాలుండాలి



- మాలధారణ చేసినట్లుగా నిష్ఠతో పనులు చేయాలె
- వందరోజుల్లో వర్క్స్ పూర్తి చేయండి
- సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం
- మేడారం ఆలయ అభివృద్ధిపై సమీక్షలో సీఎం
- పరిసరాలను పరిశీలించిన రేవంత్ రెడ్డి
- సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్న ముఖ్యమంత్రి

ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా మేడారంలో రాతికట్టడాలు నిర్మిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రాతితో నిర్మిస్తే వందల ఏళ్లయినా తట్టుకునే ఉంటాయన్నారు. మేడారం ఆలయ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన సీఎం.. ఆలయ అభివృద్ధి పనులు



సీఎం తులాభారం
@68 కిలోలు
సమ్మక్కకు రేవంత్ మొక్కులు
బెల్లం సమర్పించిన ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

## రూ.3,745 కోట్ల పెట్టుబడి...
# 1,518 మందికి ఉపాధి

- మూడు కంపెనీలకు మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం
- సమావేశంలో మాట్లాడుతున్న భట్టి. చిత్రంలో పొంగులేటి, శ్రీధర్‌బాబు



రాష్ట్రంలో రూ.3,745 కోట్ల పెట్టుబడులు పెట్టి 1,518 మంది యువతకు ఉపాధి కల్పించడానికి ముందుకొచ్చిన మూడు కంపెనీలకు మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. మంగళవారం సచివాలయంలో పారిశ్రామిక ప్రోత్సాహకాల మంత్రివర్గ ఉపసంఘం సమావేశం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగింది. ఇందులో కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భట్టి మాట్లాడుతూ..."పండ్లతోటలు సాగు చేసే రైతులను ప్రోత్సహించే పరిశ్రమల ఏర్పాటుకు పలు కంపెనీలు పెద్దఎత్తున ఆసక్తి కనబరుస్తున్నాయి. జేఎస్‌డబ్ల్యూ యూఏవీ లిమిటెడ్ మహేశ్వరంలో రూ.785 కోట్ల పెట్టుబడితో 364 మందికి ఉపాధి కల్పించేలా కొత్త యూనిట్ ప్రారంభించడానికి ముందుకొచ్చింది.

వివరాలు 2లో..

## కాళేశ్వరం కమిషన్ రిపోర్టులో నాపేరు తొలగించండి..
### హైకోర్టులో స్మితా సబర్వాల్ పిటిషన్



తెలంగాణ హై కోర్టులో ఐఏఎస్ అఫీసర్ స్మితా సబర్వాల్ పిటిషన్ వేశారు. కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టులో తన పేరును తొలగించాలని పిటిషన్ లో తెలిపారు. వివరణ ఇచ్చేందుకు తనకు 8b ,8c నోటీసులు ఇవ్వలేదని.. పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును క్వాష్ చేయాలని కోరారు. స్మిత సబర్వాల్ ను విచారించిన పీసీ ఘోష్ కమిషన్ ఆమె చర్యలను రిపోర్టులో తెలిపింది. కాళేశ్వరం నిర్మాణాలపై స్మితా సబర్వాల్ రివ్యూ చేసిందని కమిషన్ చెప్పింది. స్మిత సబర్వాల్ కొన్ని జిల్లాలు తిరిగి ఎప్పటికప్పుడు

వివరాలు 2లో..

## మిమ్మల్ని చూస్తే మాకే భయమేస్తుంది..

### కోర్టుకు వచ్చే పద్ధతి ఇదేనా?.. సిరిసిల్ల కలెక్టర్ పై హైకోర్టు ఆగ్రహం

- ఇలాంటి వ్యక్తి ప్రజలకు సేవ ఎలా చేస్తారని ప్రశ్నించిన హైకోర్టు
- కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ హోం సెక్రటరీకి ఆదేశాలు
- గతంలోనూ ఆయన డ్రెస్సింగ్‌పై హైకోర్టు అసహనం




రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. మిడ్ మానేరు నిర్వాసితురాలు వనబట్ల కవిత పిటిషన్ పై సెప్టెంబర్ 23న విచారణ జరిగింది.

వివరాలు 2లో..

# మాటలే.. చేతల్లేవ్



- అద్భుత సామర్థ్యమున్నా సరిగా పని చేయట్లేదు
- ఐక్యరాజ్య సమితిపై ట్రంప్ ఆగ్రహం
- ప్రపంచ నేతల సమక్షంలో విమర్శ
- భారత్, పాక్ సహా 7 యుద్ధాల్ని ఆపానని మళ్లీ వ్యాఖ్య
- రష్యా యుద్ధానికి భారత్, చైనాల నిధులు ఊతమని విమర్శ
- నాటోదీ అదే తీరని ధ్వజం

వివరాలు 2లో..

ఐరాస: ప్రపంచ దేశాధినేతల సమక్షంలో అంతర్జాతీయ సంస్థ ఐక్యరాజ్య సమితిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. పలు యుద్ధాలను ఆపేందుకు తాను ప్రయత్నిస్తున్న సమయంలోనూ కనీసం ఆ సంస్థ తనను సంప్రదించలేదని మండిపడ్డారు. 150 దేశాల నేతలు హాజరైన

## కృష్ణా జలాల్లో తెలంగాణకు 763 టీఎంసీలు కేటాయించాలి

### ట్రైబ్యునల్ ముందు ఇదే మా వాదన: మంత్రి ఉత్తమ్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణా ట్రైబ్యునల్-2 కేటాయించిన 1,005 టీఎంసీల్లో తెలంగాణకు 763 టీఎంసీలు రావాల్సి ఉందని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మూడురోజులపాటు ట్రైబ్యునల్ ముందు సాగే వాదనల్లో రాష్ట్రం తరఫున ఇదే వినిపించనున్నట్లు చెప్పారు. మంగళవారం



వివరాలు 2లో..

# నల్గొండ లిల్లీపుట్‌ను ఓడిస్తాం

- బీఆర్ఎస్ నాలుగు ముక్కలు అయిందన్న కోమటిరెడ్డి
- నల్గొండలో ఈసారి గెలుపు తమదేనని వ్యాఖ్య
- గ్రామీణ రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తామని కీలక ప్రకటన

బీఆర్ఎస్ పార్టీ రాజకీయ భవిష్యత్తుపై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే నాలుగు

వివరాలు 2లో..



## కులగణన తేల్చాకే స్థానిక పోల్స్..

### తెలంగాణ ప్రభుత్వానికి కవిత డిమాండ్



- స్థానిక ఎన్నికల ముందే కులగణన వివరాలు ప్రకటించాలన్న కవిత
- బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపణ
- గ్రామ పంచాయతీల వారీగా వివరాలు వెల్లడించాల్సిందేనని డిమాండ్
- రాజకీయ లబ్ధి కోసం ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు అన్యాయం జరుగుతుందన్న కవిత

వివరాలు 2లో..

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక ఆరోపణలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించడానికి ముందే, రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే వివరాలను ప్రతి గ్రామ పంచాయతీ వారీగా బయటపెట్టాలని ఆమె మంగళవారం డిమాండ్ చేశారు. కులగణన సర్వే వివరాలను రహస్యంగా ఉంచి, బీసీ రిజర్వేషన్లను

## తీవ్ర ఆర్థిక సంక్షోభంలో
# బంగ్లాదేశ్!



వివరాలు 2లో..

- బంగ్లాదేశ్‌ను ముంచేస్తున్న అప్పులు
- పతనం అంచున ఆర్థిక వ్యవస్థ
- దివాలా బాటలో బంగ్లా బ్యాంకులు
- ఐదు ఇస్లామిక్ బ్యాంకులను విలీనం చేయాలని ప్రభుత్వ నిర్ణయం

## తెలంగాణలోని ఆ మండలంలోని గ్రామాల్లో
# స్థానిక ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే



వివరాలు 2లో..

- ములుగు జిల్లా మంగపేట మండలంలోని 23 గ్రామాల్లో ఎన్నికల నిర్వహణపై స్టే
- మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సుప్రీంకోర్టు
- గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ హైకోర్టు ప్రకటించడంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన గిరిజనేతరులు

# ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా మేడారం ఆలయం

- మొదటి పేజి తరువాయి

వందరోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధిలో
భాగస్వాములయిన వారి జన్మ ధన్యమవుతుందన్నారు రేవంత్. ఇలాంటి అవకాశం ఈ జన్మకు దక్కిన వరం లాంటిదన్నారు. మేడారం అభివృద్ధిలో గిరిజనులను భాగస్వాములను చేస్తామన్న సీఎం.. వంద రోజుల్లో పనులు పూర్తయ్యేలా టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. నిధుల విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఎన్ని కోట్లైనా వెచ్చిస్తాం.. సమ్మక్క సారక్క గద్దెలను పునః నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. మేడారం అభివృద్ధి పనులను ప్రతి వారం మంత్రి పొంగులేటి సమీక్షిస్తారని చెప్పారు రేవంత్. జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. గిరిజనులు సంప్రదాయాలను కాపాడుతామని తెలిపారు .

ఆదాయం ఆశించి కాదు భక్తితో పనిచేయాలని సూచించారు రేవంత్. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా పనిచేయాలన్నారు. జంపన్న వాగులో నీటి నిల్వ ఉండేలా సాగునీటిపారుదల శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. అవసరమైనచోట చెక్ డ్యామ్ లు నిర్మించాలన్నారు. రాబోయే వంద రోజులు సమ్మక్క సారలమ్మ మాలధారణ చేసినట్లుగా నిష్ఠతో పనిచేయాలన్నారు. నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. పనులు పూర్తి చేయించుకునే బాధ్యత మీపైనే ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక డెడికేటెడ్ టీమ్ ఏర్పాటు చేయాలన్నారు.

**మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించి నిధులివ్వాలి..లేకపోతే అమ్మలే ఆగ్రహిస్తారు**

మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించి కేంద్రం నిధులివ్వాలని డిమాండ్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. నిధులివ్వకుంటే అమ్మలే ఆగ్రహిస్తారని అన్నారు సీఎం. సెప్టెంబర్ 23న మేడారంలో పర్యటించిన రేవంత్.. అక్కడి బహిరంగ సభలో మాట్లాడారు. సమ్మక్క సారక్క దీవెనలతో పాలన చేస్తున్నామని చెప్పారు సీఎం రేవంత్. ' గత బీఆర్ఎస్ పాలకులు మేడారాన్ని పట్టించుకోలేదన్నారు. గతంలో మేడారం నుంచే పాదయాత్ర చేశానని చెప్పారు. గడీల పాలన నుంచి ప్రజాస్వామ్య పాలన తీసుకొస్తానని ఇక్కడే చెప్పా. సంకల్ప బలం ఉన్నవాళ్లు ఎప్పుడూ ఓడిపోలేదన్నారు. . మేడారం బాధ్యత కాదు భావోద్వేగం అని అన్నారు . దశాబ్దాలుగా దర్శనానికి ఇక్కడికి వస్తున్నామని చెప్పారు. అభివృద్ధి అంటే అద్దాల మేడలు కాదు. అభివృద్ధి అంటే ప్రజలు బాగుపడటం అని అన్నారు రేవంత్. మేడారంలో రాతి కట్టడాలు నిర్మిస్తామని చెప్పారు సీఎం. రాతికట్టడాలు వందేళ్లయినా ఉంటాయన్నారు. మేడారం అభివృద్ధిలో గిరిజనులను భాగస్వాములను చేస్తామన్న సీఎం.. వంద రోజుల్లో పనులు పూర్తయ్యేలా టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. నిధుల విషయంలో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఎన్ని కోట్లైనా వెచ్చిస్తాం.. సమ్మక్క సారక్క గద్దెలను పునః నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. మేడారం అభివృద్ధి పనులను ప్రతి వారం మంత్రి పొంగులేటి సమీక్షిస్తారని చెప్పారు రేవంత్. జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. గిరిజనులు సంప్రదాయాలను కాపాడుతామని తెలిపారు . మేడారం అభివృద్ధి జీవితంలో వచ్చిన గొప్ప అనుభూతి అని అన్నారు రేవంత్. ఆదివాసీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిలో గిరిజనులకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. దళితులు, గిరిజనులకు క్యాబినెట్ లో ప్రాధాన్యం ఇచ్చామన్నారు.. ఐటీడీఏ ప్రాంతాలక్లో గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు. దశాబ్దాలుగా ఆదివాసులకు అన్యాయం జరిగిందని రేవంత్ అన్నారు.

**మేడారం గద్దెల కొత్త డిజైన్లు రిలీజ్ చేసిన సీఎం రేవంత్**

మేడారంలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభలో సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం డిజైన్లను విడుదల చేశారు. కొత్తగా రిలీజ్ చేసిన డిజైన్ లో ఆలయంలో ముందుగా ప్రవేశ మార్గంలో కళాతోరణం ఉంది. లోపల సమ్మక్క,సారక్క దేవతలు కొలువుదీరిన గద్దెల ప్రాంగణంలోనే ఒకే వరుసలో గద్దెల పగిడిద్దరాజు గోవిందరాజు, ప్రతి రూపాలకు గద్దెలు నిర్మించనున్నారు. పూజారుల సూచనలతో నాగులమ్మ గద్దె నిర్మాణం చేయనున్నారు. దీనిద్వారా జాప్యం లేకుండా అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుంది. జాతర టైంలో సులభంగా గద్దెల దగ్గరకు చేరుకోవడానికి 4 వైపులా క్యూ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. 1986 తర్వాత మేడారం గద్దెల ప్రాంగణం ఆధునీకరణ జరగనుంది.గద్దెల అభివృద్ధికి రూ.58.2 కోట్లు, గద్దెల వద్ద కళాకృతి పనులకు రూ.6.8 కోట్లు, జంపన్న వాగు అభివృద్ధి కోసం రూ.39 కోట్లు, భక్తుల వసతి కోసం రూ.50 కోట్లు, రోడ్ల అభివృద్ధికి రూ.52.5 కోట్లు, మిగతావి ఇతరత్రా ఖర్చుల నిమిత్తం వెచ్చించనుంది ప్రభుత్వం. మేడారం అభివృద్ధిలో పూజారులను భాగస్వాములను చేయనుంది ప్రభుత్వం. మహా జాతరకు ప్రజా ప్రభుత్వం రూ.150 కోట్లు కేటాయించింది. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని చెప్పింది. మేడారం అభివృద్ధి పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రకృతి వైపరిత్యాలను తట్టుకునేలా రాతికట్టడాలు నిర్మించాలని ఆదేశించారు.

# కాళేశ్వరం కమిషన్ రిపోర్టులో నాపేరు తొలగించండి..

- మొదటి పేజి తరువాయి

ఫీడ్ బ్యాక్ ను సీఎంకు చేరవేసిందని తెలిపింది. చీఫ్ మినిస్టర్ ఆఫీస్ స్పెషల్ సెక్రటరీ హోదాలో పలు సందర్భాల్లో స్మిత సబర్వాల్ మూడు బ్యారేజీలను సందర్శించారని రిపోర్టులో వెల్లడించింది. స్మిత సబర్వాల్ బ్యారేజ్ లను సందర్శించిన పలు ఫోటోలను సైతం రిపోర్టులో పొందుపరిచింది పీసీ ఘోష్ కమిషన్. కాళేశ్వరం పై అడ్మినిస్ట్రేటివ్ అనుమతులు జారీ చేయడంలో స్మిత సబర్వాల్ కీలకపాత్ర పోషించిందని తెలిపింది... నిజా నిజాలను క్యాబినెట్ ముందు పెట్టనందుకు స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలని కమిషన్ రిపోర్టు వెల్లడించింది.

**తెలియదు..యాదికి లేదు**

బీఆర్ఎస్ హయాంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసిన స్మితా సబర్వాల్ ను కాళేశ్వరం కమిషన్ విచారించిన సంగతి తెలిసిందే..విచారణలో పలు ప్రశ్నలకు "లేదు.. తెలియదు.. యాదికి లేదు" అని ఆమె సమాధానాలు చెప్పారు. కాళేశ్వరం బ్యారేజీలకు సంబంధించిన ఏ ఫైల్? కూడా కేబినెట్? ముందుకుగానీ, సీఎంవోకి గానీ రాలేదని స్మితా సభర్వాల్? స్పష్టం చేశారు. ప్రతిపాదనలు మాత్రమే కేబినెట్ ముందుకు వచ్చాయని.. ఆర్థికాంశాలపై చర్చించేందుకే ఆ ప్రతిపాదనలు పెట్టారని తెలిపారు. జీవోను కూడా కేబినెట్?లో పెట్టలేదని కాళేశ్వరం జ్యుడీషియల్? కమిషన్? ముందు ఆమె ఒప్పుకు న్నారు. నాడు సీఎం సెక్రటరీగా మీ పనులేంటో చెప్పాలని స్మితా సభర్వాల్?ను కాళేశ్వరం కమిషన్? ప్రశ్నించింది. తనకు 7 ప్రధాన సబ్జెక్టులను అప్పగించారని ఆమె చెప్పారు. ఆయా సబ్జెక్టులకు సంబంధించి తాను జిల్లాల్లో పర్యటించానని, ఆయా సబ్జెక్టులకు సంబంధించి ఫీడ్?బ్యాక్?ను నాటి సీఎంకు చెప్పానని తెలిపారు. అయితే, తన పరిధి కేవలం జనరల్? కో ఆర్డినేషన్?కే పరిమితమని ఆమె స్పష్టం చేశారు.

# తిరుమల శ్రీవారికి విలువైన కానుక సమర్పించిన తెలంగాణ ఎంపీ

కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారికి తెలంగాణకు చెందిన బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంగళవారం నాడు భారీ విరాళం సమర్పించారు. సుమారు రూ.60 లక్షల విలువైన అత్యంత అపురూపమైన స్వర్ణాభరణాన్ని ఆయన స్వామివారికి కానుకగా అందించారు. ఈ విషయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి 535 గ్రాముల బరువున్న "అష్టలక్ష్మీ చంద్రవంక కంఠి" అనే స్వర్ణ కంఠాభరణాన్ని శ్రీవారికి సమర్పించినట్లు ఆయన తెలిపారు. తిరుమలలోని రంగనాయకుల మండపంలో జరిగిన ఒక కార్యక్రమంలో, టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి తాము ఈ విరాళాన్ని స్వీకరించినట్లు ఛైర్మన్ పేర్కొన్నారు.

# తెలంగాణలోని ఆ మండలంలోని గ్రామాల్లో స్థానిక ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే

:తెలంగాణ రాష్ట్రంలోని ము లుగు జిల్లా మంగపేట మం డలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధి లోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించగా, ఆయా గ్రామాల గిరిజనేతరులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కనపెట్టి నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని ఆ పిటిషన్లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతున్న తరుణంలో స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల పైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# కులగణన తేల్చాకే స్థానిక పోల్స్..

- మొదటి పేజి తరువాయి

తమకు అనుకూలంగా ఖరారు చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆమె ఒక పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలమైన ప్రాంతాల్లో రిజర్వేషన్లు ఖరారు చేసుకునేందుకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తోందని ఆమె విమర్శించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం హడావుడిగా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కవిత హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల తేదీలను ప్రకటించేలోపే కులగణన వివరాలను బహిర్గతం చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆమె అన్నారు. "బీసీ రిజర్వేషన్లను పెంచేందుకు తెలంగాణ జాగృతి మొదటి నుంచి చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రిజర్వేషన్లు పెరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని కవిత తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారన్న కారణంతో బీఆర్ఎస్ అధినేత, ఆమె
తండ్రి కేసీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత, తెలంగాణ జాగృతి కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. కాగా, ఆమె మంగళవారం మంచిర్యాల జిల్లాలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొననున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కూడా ఆమె పాల్గొన్నారు.

# రూ.3,745 కోట్ల పెట్టుబడి... 1,518 మందికి ఉపాధి

- మొదటి పేజి తరువాయి

తోషిబా కంపెనీ రూ.562 కోట్ల పెట్టుబడితో 554 మందికి ఉపాధి కల్పించడానికి ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం, గ్యాస్ ఇన్సులేటివ్ స్విచ్‌గేర్, బుషింగ్స్ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. హిందుస్థాన్ కోకా కోలా బెవరేజెస్ కంపెనీ రూ.2,398 కోట్ల పెట్టుబడితో 600 మందికి ఉపాధి కల్పించేలా పరిశ్రమను నెలకొల్పుతుంది. ఈ మూడింటికి ఉపసంఘం ఆమోదం తెలిపింది. కోకా కోలా వంటి కంపెనీల ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో మామిడి, నారింజ పంటలకు డిమాండ్ ఏర్పడి రాష్ట్ర రైతులకు గణనీయంగా ఆదాయం సమకూరుతుంది" అని చెప్పారు. వివిధ దేశాల నుంచి మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిన కంపెనీలు.. ఒప్పందాలు, విధి విధానాలపై మంత్రులు సమీక్షించారు.

# మిమ్మల్ని చూస్తే మాకే భయమేస్తుంది..

- మొదటి పేజి తరువాయి

విచారణ సందర్భంగా కోర్టుకు హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా డ్రెస్సింగ్ సెన్స్ పై హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

మిడ్ మానేరు నిర్వాసితురాలు వనబట్ల కవితకు నష్ట పరిహారం చెల్లించాలని గతంలో హైకోర్టు ఆదేశించింది. నష్ట పరిహారం చెల్లించకపోవడంతో పాటు అక్రమ కేసులు నమోదు చేశారు అధికారులు. కవితపై అక్రమ కేసులు నమోదు చేయాలని ఆర్డీవో, ఎమ్మార్వోకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాలతో కవిత పై అక్రమ కేసు నమోదు చేశారు. దీంతో మరోసారి హైకోర్టును ఆశ్రయించింది కవిత. గతంలో ఇదే పిటిషన్ పై కోర్టుకు హాజరయ్యారు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.

ఇవాళ కోర్టులో విచారణ సందర్భంగా.. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా డ్రెస్సింగ్ సెన్స్ పై హైకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కోర్టు ప్రొసీడింగ్స్ తెలియదా.. కోర్టుకు వచ్చే పద్ధతి ఇదేనా అంటూ కలెక్టర్ పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కలెక్టర్ ను చూస్తే మాకే భయంగా ఉంది ప్రజలకు ఎలా సేవా చేస్తారని ప్రశ్నించింది హైకోర్టు. గతంలో ఇచ్చిన నష్టపరిహారం తీర్పు యధావిధిగా అమలు చేయాలని ప్రభుత్వానికి, సీఎస్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ హోమ్ సెక్రటరీని ఆదేశించింది హైకోర్టు.

రాజన్న సిరిసిల్ల కలెక్టర్ పై ఇటీవలే సెప్టెంబర్ 17న ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రోటోకాల్ పాటించకపోవడంపై కూడా హైకోర్టు సీరియస్ అయ్యింది. అలాగే భూసేకరణ, పరిహారం చెల్లింపులో ఆలస్యం, వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకాకపోవడంతో కలెక్టర్ కు బెయిలబుల్ వారెంట్ కూడా జారీ చేసింది కోర్టు.

# మాటలే.. చేతల్లేవ్

- మొదటి పేజి తరువాయి

ఐరాస సర్వప్రతినిధి సభ సమావేశంలోనే ఆయన ఆ సంస్థను తీవ్రంగా తప్పుబట్టారు. ఆ సంస్థవి ఉత్త మాటలేనని, చేతల్లేవని ధ్వజమెత్తారు. దీంతోపాటు భారత్-పాక్ యుద్ధంపైనా మళ్లీ ఆయన పాత పాటే పాడారు. యుద్ధాన్ని తానే ఆపానని చెప్పారు. అంతేకాదు.. ఏకంగా 7 యుద్ధాలను ఆపానని ప్రకటించుకున్నారు. మంగళవారం న్యూయార్క్‌లో ప్రారంభమైన ఐరాస సభ 80వ సెషన్‌లో ట్రంప్ 56 నిమిషాలపాటు ప్రసంగించారు. రెండోసారి అధ్యక్షుడయ్యాక ఐరాస వేదికగా ప్రపంచ నేతలను ఉద్దేశించి ఆయన ప్రసంగించడం ఇదే ప్రథమం. అంతే కాదు.. ఇంతవరకూ ఏ అమెరికా అధ్యక్షుడూ ఐరాసలో ఇంతసేపు ప్రసంగించలేదు. పని చేయని టెలిప్రాంప్టర్‌పై జోక్‌తో ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించారు. 'ఐరాసకు గొప్ప సామర్థ్యముందని నేను ఎల్లప్పుడూ చెబుతూ ఉంటా. కానీ అది కనీసం దానికి దగ్గరికి చేరుకోవడానికీ ప్రయత్నించదు. ఇప్పటికైనా అది బలమైన పదాలతో లేఖ రాయడానికిగానీ, దానిని పాటించడానికిగానీ ముందుకు రాదు. అది ఉత్త పదాలనే రాస్తుంది. అవి యుద్ధాలను పరిష్కరించలేవు' అని ట్రంప్ విమర్శించారు.

**యుద్ధాలు ఆపా..**

'కేవలం 7 నెలల వ్యవధిలోనే ఎప్పటికీ ముగియని యుద్ధాలను ముగించా. అందులో కొన్ని 31 ఏళ్ల నుంచి కొనసాగుతున్నవీ ఉన్నాయి. ఇంకా 36 ఏళ్ల నుంచీ, 28 ఏళ్ల నుంచీ కొనసాగుతున్న యుద్ధాలను ఆపా' అని ట్రంప్ పేర్కొన్నారు. 'ఏడు యుద్ధాలను ఆపా. వీటిలో ఇప్పటిదాకా వేల మంది మరణించారు. కంబోడియా-థాయ్‌లాండ్, కొసావో-సెర్బియా, కాంగో-రువాండా, భారత్-పాకిస్థాన్, ఇజ్రాయెల్-ఇరాన్, ఈజిప్టు-ఇథియోపియా, ఆర్మేనియా-అజర్‌బైజాన్‌ల మధ్య యుద్ధాలను ఆపేశా' అని వివరించారు.

**అమెరికా గొప్ప దేశం**

అమెరికా గొప్ప దేశమని, తమ దేశానికి కనీసం దగ్గర్లో కూడా ఏ దేశం లేదని ట్రంప్ గొప్పలుపోయారు. "వ్యాపారం చేయడానికి ఈ భూగోళంపైనే అత్యుత్తమ దేశం అమెరికా. ప్రస్తుతం అమెరికా ఆర్థిక వ్యవస్థ నా మొదటి హయాం కంటే భారీగా, అత్యుత్తమంగా ఉంది. ఇది చరిత్రలోనే గొప్పగా ఉంది" అన్నారు.

**రష్యా యుద్ధానికి భారత్, చైనాల ఇం'ధనం'**

చమురు కొనుగోలు చేయడం ద్వారా ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి భారత్, చైనాలు నిధులు సమకూరుస్తున్నాయని ట్రంప్ విమర్శించారు. 'క్షమించరానిదేమంటే.. నాటో దేశాలు కూడా రష్యా నుంచి ఇంధనాన్ని, ఇంధన ఉత్పత్తులను కొనుగోలు చేయడం తగ్గించలేదు. దీనిపై నేను సంతోషంగా లేను. రష్యా కూడా యుద్ధాన్ని ముగించడానికి సిద్ధంగా లేదు. రక్తపాతం జరుగుతున్న ఈ యుద్ధాన్ని ఆపడానికి మరిన్ని శక్తిమంతమైన సుంకాలను విధించడానికి సిద్ధమవుతున్నాం. అవి త్వరలోనే అమల్లోకి వస్తాయి' అని ట్రంప్ స్పష్టం చేశారు. హమాస్ పాల్పడ్డ దారుణాలకు బహుమతిగా పాశ్చాత్య దేశాలు.. పాలస్తీనాకు గుర్తింపు ఇస్తున్నాయని ట్రంప్ వ్యాఖ్యానించారు.
ఐరాసను తిట్టిన తిట్టుతిట్టకుండా తిట్టిన ట్రంప్.. చివరకు ఆ సంస్థకు 100 శాతం మద్దతుగా నిలుస్తామని ప్రకటించారు.

**ఐరోపా దేశాలు నరకంలోకి వెళ్తున్నాయి**

'అక్రమ వలసదారులపై కఠిన చర్యలు తీసుకునే విషయంలో అమెరికా ఆదర్శంగా నిలుస్తోంది. నియంత్రణలేని వలసలకు ముగింపు పలికాం. కానీ ఈ విషయంలో ఐరోపా దేశాలు నరకంలోకి వెళ్తున్నాయి. విఫలమైన ఓపెన్ బోర్డర్ల విధానానికి ముగింపు పలకాలి. ప్రమాదాన్ని పసిగట్టడంలో నేను మంచిగానే వ్యవహరించా' అని ట్రంప్ పేర్కొన్నారు.

**స్వీయ ప్రయోజనాలను వీడండి: ఐరాస**

**ఐరాస:** ప్రపంచ శాంతి, అభివృద్ధి స్థాణువైపోయిన ప్రస్తుత సమయంలో అపరిపక్వ అధికారంపై చట్టపరమైన అధికారం విజయం సాధించే భవిష్యత్తును ఆకాంక్షిస్తూ దేశాలు కలిసికట్టుగా ముందుకు రావాలని, స్వీయ ప్రయోజనాలను వీడాలని ఐక్యరాజ్య
సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ పిలుపునిచ్చారు. పాలస్తీనాకు గుర్తింపు అనేది పాలస్తీనియన్ల హక్కని, బహుమతి కాదని స్పష్టం చేశారు. ఐరాస సాధారణ సభ సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. 'మనం లక్ష్యం లేని అంతరాయాలతో కూడిన బాధాకరమైన యుగంలోకి ప్రవేశించాం. శాంతి, అభివృద్ధి అనే స్తంభాలు.. శిక్షల్లేకపోవడం, అసమానత్వం, ఉదాసీనత కింద నలిగిపోతున్నాయి' అని గుటెరస్ వ్యాఖ్యానించారు. దేశాధినేతల మొదటి ప్రాధాన్యం శాంతి కావాలని, సూడాన్‌లోని రెబల్ గ్రూపులకు మద్దతు ఇవ్వడం మానుకోవాలని సూచించారు.

# తీవ్ర ఆర్థిక సంక్షోభంలో బంగ్లాదేశ్!

పొరుగు దేశం బంగ్లాదేశ్ చరిత్రలోనే అత్యంత తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. భారీ ఎత్తున పేరుకుపోయిన మొండి బకాయిలతో దేశ బ్యాంకింగ్ రంగం కుప్పకూలే స్థితికి చేరగా, నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌ఐ) దివాలా అంచున నిలిచాయి. మరోవైపు, స్టాక్ మార్కెట్లో నమోదైన అనేక కంపెనీల షేర్లు వాటి ముఖ విలువ కంటే తక్కువకు పడిపోయాయి. ఆసియాలోనే అత్యధిక మొండి బకాయిలు బంగ్లాదేశ్‌లోనే ఉన్నాయని ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ) ఇటీవలే నివేదించడం అక్కడి పరిస్థితికి అద్దం పడుతోంది.

బంగ్లాదేశ్ బ్యాంక్ తాజా గణాంకాల ప్రకారం, వాణిజ్య బ్యాంకుల మొండి బకాయిలు జూన్ నాటికి దాదాపు 6 లక్షల కోట్ల టాకాలుగా ఉన్నాయి. దీనికి అదనంగా, మరో 3.18 లక్షల కోట్ల టాకాల రహస్య బకాయిలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మొత్తం పంపిణీ చేసిన రుణాలలో 20.2 శాతం మొండి బకాయిలుగా మారాయి. ఇది గతేడాదితో పోలిస్తే 28 శాతం అధికం. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ బ్యాంకింగ్ వ్యవస్థ ఆసియాలోనే అత్యంత బలహీనంగా ఉందని ఏడీబీ పేర్కొంది.బలహీనమైన నియంత్రణ, రాజకీయ జోక్యం, అవినీతి ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. "రాజకీయ జోక్యం ఆగి, న్యాయవ్యవస్థను బలోపేతం చేసే వరకు ఈ సమస్య పరిష్కారం కాదు" అని సౌత్ ఏషియన్ నెట్‌వర్క్ ఆన్ ఎకనామిక్ మోడలింగ్ (శామ్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సెలమ్ రైహాన్ అన్నారు.

పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. తీవ్ర నష్టాల్లో ఉన్న ఐదు ఇస్లామిక్ బ్యాంకులను (ఫస్ట్ సెక్యూరిటీ, సోషల్ ఇస్లామీ, గ్లోబల్ ఇస్లామీ, యూనియన్, ఎగ్జిమ్ బ్యాంక్) కలిపి "యునైటెడ్ ఇస్లామీ బ్యాంక్" అనే కొత్త ప్రభుత్వ రంగ బ్యాంకుగా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ బ్యాంకుల మొండి బకాయిలు 48 నుంచి 98 శాతం వరకు ఉన్నాయి. వీటిని ఆదుకునేందుకు ప్రభుత్వం కనీసం 20,000 కోట్ల టాకాలను మూలధనంగా అందించనుంది. మరోవైపు, ప్రభుత్వ రంగ బ్యాంకుల పరిస్థితి కూడా దయనీయంగా ఉంది. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో, టాప్ 20 ఎగవేతదారుల నుంచి కేవలం 219 కోట్ల టాకాలను మాత్రమే రికవరీ చేయగలిగారు.

బ్యాంకింగ్ రంగ సంక్షోభం ప్రభావం నాన్-బ్యాంకింగ్ ఆర్థిక సంస్థలపై మరింత తీవ్రంగా ఉంది. 20 సంస్థల మొండి బకాయిలు 21,462 కోట్ల టాకాలుగా ఉన్నాయి, ఇది వాటి మొత్తం రుణాల్లో 83 శాతం. వీటిలో తొమ్మిదింటిని మూసివేయాలని సెంట్రల్ బ్యాంక్ సిఫార్సు చేసింది. డిపాజిటర్లకు డబ్బు తిరిగి చెల్లించలేని స్థితిలో అనేక సంస్థలు ఉండటంతో ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది.స్టాక్ మార్కెట్ కూడా దాదాపు 38 శాతం క్షీణించింది. ఢాకా స్టాక్ ఎక్స్ఛేంజ్ (డీఎస్ఈ) ప్రకారం, లిస్ట్ అయిన 397 కంపెనీలలో 98 కంపెనీల షేర్లు వాటి ముఖ విలువ కంటే తక్కువ ధరకు ట్రేడ్ అవుతున్నాయి. బలహీనమైన కంపెనీలను మార్కెట్ నుంచి తొలగించి, బలమైన వాటిని ప్రోత్సహించాలని డీఎస్ఈ బ్రోకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సైఫుల్ ఇస్లాం అభిప్రాయపడ్డారు

# కృష్ణా జలాల్లో తెలంగాణకు 763 టీఎంసీలు కేటాయించాలి

- మొదటి పేజి తరువాయి

దిల్లీలో కృష్ణా ట్రైబ్యునల్‌లో రాష్ట్ర ప్రభుత్వ వాదనలు విన్న అనంతరం విలేకర్లతో మాట్లాడారు. "బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 1,005 టీఎంసీల్లో 75% డిపెండబిలిటీ మీద 811 టీఎంసీలు, 65% డిపెండబిలిటీ మీద 49 టీఎంసీలు, సగటు ప్రవాహాల ఆధారంగా 145 టీఎంసీలు కేటాయించింది. గోదావరి నీటి మళ్లింపును అనుసరించి కేటాయించిన 45 టీఎంసీలు కలిపితే ఆ మొత్తం 1,050 టీఎంసీలు. అందులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వాటాలు కలిసి ఉన్నాయి. ఇప్పుడు ఆ నీటిని నది పరీవాహక ప్రాంతం ఆధారంగా న్యాయబద్ధంగా తెలంగాణకు 763 టీఎంసీలు పంపిణీ చేయాలని కోరుతున్నాం. ఇందులో 75% డిపెండబిలిటీ కింద 555 టీఎంసీలు, 65% డిపెండబిలిటీ కింద 43 టీఎంసీలు, సగటు ప్రవాహాల నుంచి 120 టీఎంసీలు, గోదావరి మళ్లింపు నుంచి 45 టీఎంసీలు ఇవ్వాలన్నది తెలంగాణ వాదన. గతంలో ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన 811 టీఎంసీల్లో ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు ఇవ్వాలని గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఇచ్చింది. మేం ఆ వాదనతో ఏకీభవించడంలేదు. ఆ సమస్యను మళ్లీ మొదటి నుంచి పరిష్కరించాలని కోరుతున్నాం. కృష్ణాజలాల్లో తెలంగాణకు జరిగిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దేలా వాదనలు వినిపిస్తున్నాం. మేం దీన్ని సీరియస్‌గా తీసుకుంటున్నాం. అందుకే నేను వ్యక్తిగతంగా ట్రైబ్యునల్‌కు హాజరై వాదనలు విన్నాను. ఆల్మట్టి ఎత్తుపెంచడానికి వీల్లేదని మేం కర్ణాటకకు కచ్చితంగా చెబుతున్నాం. దానిపై సుప్రీంకోర్టుకు వెళ్లి ఆ ప్రాజెక్టు ఎత్తు పెంచే అవకాశం ఇవ్వకూడదని కోరుతాం. తెలంగాణ, కర్ణాటకల్లో కాంగ్రెస్ ఉన్నా కృష్ణా, గోదావరిల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన నీటి వాటా సాధించడానికి ఏ పోరాటానికైనా మేం సిద్ధం" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

# నల్గొండ లిల్లీపుట్‌ను ఓడిస్తాం

- మొదటి పేజి తరువాయి

ముక్కలైందని, అది మునిగిపోయిన పడవ అని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో నల్గొండ 'లిల్లీపుట్'ను కూడా ఓడించి తీరుతామని అన్నారు.నల్గొండ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ పని పూర్తిగా అయిపోయిందని, దాని గురించి ప్రజలు పట్టించుకునే స్థితిలో లేరని అన్నారు.ఈ సందర్భంగా నల్గొండ నియోజకవర్గ అభివృద్ధిపై ఆయన పలు హామీలు ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరిస్తామని కీలక ప్రకటన చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని దిశానిర్దేశం చేశారు.
నల్గొండ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నూటికి నూరు శాతం మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ఆయన అన్నారు.

# గౌరెల్లి టు భద్రాచలం హైవే రోడ్డు లో భూమి కోల్పోయిన రైతులు.

- వలిగొండ ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత.
- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సమక్షంలో.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 23.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సమక్షంలో.
వలిగొండ తహసిల్దారికి రైతులు కలసి వినతి పత్రం అందజేసినారు .
రైతులు మీడియాతో మాట్లాడుతూ భద్రాచలం టు గౌరెల్లి హైవే రోడ్డు లో 160 ఎకరాలు భూమి కోల్పోయిన రైతులు ప్రొద్దుటూరు గ్రామం.ఎదుల్లగూడెం గ్రామం. రెడ్ల రేపాక గ్రామం. మల్లేపల్లి గ్రామం నుండి అధిక సంఖ్యలో రైతులు వచ్చి మాకు న్యాయం చేయాలని ఒక ఎకరం కోటి రూపాయల నుండి ఒక కోటి 50 లక్షల వరకు ఓపెన్ మార్కెట్ విలువ ఉన్నదని.
పై అధికారులు జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ గారు ఆర్డీవో గారు ఇట్టి విషయం గమనించాలని మేము అందరమూ సన్నకారు రైతులమని దయచేసి అధికారులు ఓపెన్ మార్కెట్ విలువ ను దృష్టిలో ఉంచుకొని మాకు సరైన నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని మీడియా ద్వారా కోరుతూ మాట్లాడినారు.
ఈ కార్యక్రమంలో రైతులు యాదిరెడ్డి వి వెంకటరెడ్డి కే వెంకటరెడ్డి మల్లారెడ్డి నవీన్ రెడ్డి మహేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బిక్షపతి మోహన్ ఎల్లయ్య తానేష అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహణ.

- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణు మాధవి ఆధ్వర్యంలో.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 23.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ ను డాక్టరు వేణు మాధవి సమక్షంలో ఏర్పాటు చేసినారు.






మీడియా ద్వారా డాక్టర్ శోభ మేడం మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల వారికి అందుబాటులో ఉండే విధంగా అరూరు గ్రామంలో మెగా హెల్త్ సెంటర్ ప్రోగ్రాంలో నిర్వహించినామని ముఖ్యంగా గర్భిణీలకు బాలింతలకు గైనకాలజిస్ట్ లకు సంబంధించిన వారి చెకప్ కోసం ప్రత్యేకంగా ఈ మెగా క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని దాదాపు 300 మంది వరకు హాజరై చెకప్ చేయించుకున్నారని. ప్రత్యేకంగా స్త్రీలకు గర్భకోశ కు సంబంధించిన చెకప్ పిల్లలకు ప్రత్యేక వైద్య సౌకర్యం కల్పించినామని టెస్టులు కూడా చేయించినమని మూత్రం పరీక్ష.రక్తం పరీక్ష. బీపీ.షుగర్. జనరల్ చెకప్ స్పెషల్ వైద్యుల చేత మెగా క్యాంపు లో ఏర్పాటు చేసినమని మాట్లాడినారు.
ఈ మెగా క్యాంపుకు హాజరైన వారి అందరికీ అన్న ప్రసాదం స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు,మాజీ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్, కసిర బోయిన లింగయ్య యాదవ్ ఏర్పాటు చేసి ఆయన స్వయంగా ఏర్పాట్లు చూసుకున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు వైద్య సిబ్బంది తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబరు 23.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఏదుళ్ళగూడెం గ్రామంలో భువనగిరి శాసనసభ్యులు గౌరవ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ గూడూరు వెంకట్ రెడ్డి మరియు కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు
కాటేపల్లి వెంకట నర్సు గారికి - 40000/
కాటేపల్లి లింగం గారికి -24000/
కాసుల స్వామి గారికి -28000/
రూపాయల చెక్కులను పంచడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బిసి అధ్యక్షులు కాసుల బాలయ్య, యూత్ ఉపాధ్యక్షులు గునిగంటి నరేష్, గూడూరు యాదిరెడ్డి కోళ్లను ప్రతాపరెడ్డి జూకంటి వెంకటేశం బుర్ర రవి, వారాల నరేందర్ రెడ్డి కాసుల ప్రభాకర్ మునుకుట్ల శ్రీను గౌడ్ గునిగంటి హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# విలీన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 6వ డివిజన్ లో సీసీ రోడ్లు, డ్రైయిన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-23:**
ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో విలీనమైన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి, మంగళవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 6వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ నిధులు కోటి 46 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగర కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలలో ఇండ్ల నిర్మాణం త్వరితగతిన జరుగుతుందని, దీనికి అనుగుణంగా కొత్త రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 6వ డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అన్నారు. నగరంలో ఖాళీ స్థలాల యజమానులు బాధ్యత తీసుకొని వారి స్థలం నుంచి దుర్వాసన, దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా భూమి లెవెలింగ్ చేయాలని, లేని పక్షంలో కార్పొరేషన్ తరపున చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటిలో ఇంకుడుగుంతల నిర్మాణం చేసుకోవాలని తద్వారా భూగర్భ జలాలు పెరిగి, వేసవి కాలంలో మనకు ఉపయోగపడతాయని అన్నారు. మన ఇంటి దగ్గర ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. నగరంలో జరిగే నూతన నిర్మాణాలను ప్రారంభ దశలోనే సక్రమంగా ఉన్నాయో లేవో టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించాలని, రోడ్లను ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ జరిగే నిర్మాణాలకు ప్రారంభ దశలోనే అడ్డుకట్ట వేయాలని మంత్రి ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నగరంలో ప్రజల ప్రయాణానికి సిసి రోడ్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని, ప్రజలకు భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అపార్ట్మెంట్ల నిర్మాణసమయంలో తప్పనిసరిగా వాన నీటినీ ఒడిసి పట్టుకునే విధంగా సంపు, ట్యాంక్ లు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గ స్వేరోస్ నాయకుల ఆధ్వర్యంలో స్వేరో విద్యార్థినికి ఘన సన్మానం



- గార్లపాటి మనీషా ఎంబీబీఎస్ కీ ఘనంగా సన్మానించిన మధిర నియోజక వర్గ స్వేరో నాయకులు
- ఆకలి వేస్తే అన్నం మెతుకులు కాదు అక్షరాలు తినాలని సుప్రీమ్ స్వేరో డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఇంప్రెషన్ తో ఎంబిబిఎస్ సిట్ సాధించిన మనీషా

**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :**
చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన జి.సైదులు-యేసుకర్ణ దంపతుల కూతురు గార్లపాటి మనీషా 2015 సంవత్సరం లో 5వ తరగతి ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి ఎర్రుపాలెం సోసేల్ వెల్ఫర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి నుండి పదవ తరగతి వరకు చదివి పదవ తరగతిలో 10/10 మార్కులతో ఉత్తీర్ణత సాధించి తదుపరి, ఖమ్మంలోని అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఇంటర్మీడియట్ లో బైపిసి స్ట్రీమ్ లో 949 మార్కులు తెచ్చుకొని నీట్ కోచింగ్ కి వెళ్లడం జరిగింది.
ఎంబిబిఎస్ తన లక్ష్యంగా పెట్టుకొని పేదరికం నిర్మించాలంటే అక్షర జ్ఞానం వికసించాలని ఒక ఆలోచనతోని నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి ఆల్ ఇండియాలో 190234 ర్యాంక్,స్టేట్ లెవెల్లో 3915 గొప్ప ర్యాంక్ సాధించడం జరిగింది తన సొంత జిల్లా అయినటువంటి ఖమ్మం లో ఎంబిబిఎస్ మెడికల్ కాలేజీ లోనే సీట్ రావడం ఆనందనియం
ఈ సన్మాన కార్యక్రమంలో మధిర నియోజక వర్గ స్వేరో నాయకులు మాట్లాడుతూ జ్ఞానాయోధ డాక్టర్.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గారు చేపట్టినటువంటి మిషన్ ఎంబిబిఎస్ లో మనీషా భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా భావించారు.
పేద వర్గాలు ఉన్నత వర్గాలుగా ఎదగాలంటే విద్య ఒకటే ఆయుధమని మధిర స్వేరో నాయకులు వ్యక్తపరిచారు
ఈ సన్మాన కార్యక్రమంలో మధిర నియోజక వర్గ అధ్యక్షులు శ్యామ్ సుందర్ స్వేరో,ఉపాధ్యక్షులు శివాజీ స్వేరో,ఈసీ మెంబర్ కొమ్ము.రవి స్వేరో
స్వేరో నాయకులు కె.రాజేష్
పి.శ్రీనివాస్ యాదవ్ స్వేరో ఎస్.కె.మహ్మద్ జాన్ స్వేరో తదితర నాయకులు పాల్గొన్నారు.




**సెప్టెంబర్ 23 ( సీ కే న్యూస్)**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో ట్యాంక్ ఎక్కిన కుటుంబం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. బాధితులు పాత మంచిర్యాల కు చెందిన వారిగా తెలుస్తుంది.
బొలిశెట్టి మహేష్, అతని భార్య, గా తెలుస్తుంది. న్యాయం కావాలని డిమాండ్. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య.



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :** చింతకాని మండలంలోని లచ్చగూడెం, చింతకాని, ప్రొద్దుటూరు మరియు నాగులవంచ గ్రామాల్లోని ఫెర్టిలైజర్ షాపులను జిల్లా వ్యవసాయ అధికారి ధనసారి పుల్లయ్య మంగళవారం నాడు తనిఖీ చేసి ఎరువుల స్టాక్ రిజిస్టర్,ఫార్మర్ సేల్ రిజిస్టర్,బిల్ బుక్,ఇన్వాయిస్ లను పరిశీలించారు.స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని మరియు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని దుఖానాదారులకు సూచించారు.రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని మనకు జిల్లా నుంచి ఎప్పటికప్పుడు మండల కోటను కేటాయిస్తున్నామని రైతులు ఎవరు ఆందోళన చంద వద్దని తెలిపారు. అలాగే ప్రవేట్ ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మ పూజా కార్యక్రమం.



**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి.జి పిచ్చయ్య**
మండల పరిధిలోని నాగులవంచలోని ఎన్. ఎస్. పి క్వార్టర్స్ లో కనకదుర్గమ్మ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పురోహితులు రాళ్ల బండి వెంకటరమణ శాస్త్రి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పీటలపై తోటకూరి పుల్లారావు దంపతులు కూర్చున్నారు.
కార్యక్రమంలో వంకాయలపాటి లచ్చయ్య, ఆలస్యం బసవయ్య ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు
అంబటి శాంతయ్య, సామినేని బాబురావు, అంబటి వెంకటి,తోటకూరి చిన్న,ఆలస్యం రవి, మద్దినేని వెంకటేశ్వర్లు,అంబటి లచ్చయ్య, రౌతు అప్పారావు
వంకాయలపాటి శివ , అంబటి సత్యనారాయణ,
నామ రమేష్, నామ నాగ సుధ, కే మా వెంకటేశ్వర్లు, మల్లెల గిరి,కారంగుల రవి ,జొన్నలగడ్డ శ్రీనివాసరావు,కందిమల్ల పుల్లయ్య,చల్లా పురుషోత్తం ,రొయ్యల వెంకట నరసయ్య,
తోటకూరి భాస్కర్,జల్ల కోటేశ్వరరావు,
మహిళా భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ బాలింతలు పోషకాహారం తీసుకోవాలి

**సెప్టెంబర్ 23 (సీకే న్యూస్) చేగుంట /**చేగుంట మండల కేంద్రంలో పి హెచ్ సీ, లో పోషణ మాసం వేడుకలు చేగుంట గ్రూప్ అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు, సూపర్వైజర్ పైనీసువర్ణ మాట్లాడుతూ మంచి పోషణ మంచి ఆరోగ్యం ఐసిడిఎస్ లో అందిస్తున్నము గర్భిణీలు బాలింతలు మంచి పోషకాహారం తీసుకోవాలి కిశోర బాలికలు కూడా మంచి పౌష్టిక ఆహారం తీసుకుంటే అనీమియా నుండి కపబడతము అన్నం తినే ఆహారం ఎలా ఉండాలో తెలియజేయడంతో పాటు గర్భిణీ బాలింతలు హాలో పోషకాహారం మరియు ఆహార తినవలసినవి ఎన్నోరకాలు ఉంటాయి శరీరంలో రక్తంలో ఐరన్ లోపం నివారించడానికి మొదలైన వాటి గురించి వివరించడం జరుగుతుంది ముఖ్యంగా పప్పు దినుసులు ఆకుకూరలు ఉడికిన కోడిగుడ్లు లాంటివి గర్భిణీలు బాలింతలు ఎక్కువ తీసుకోవాలి, మన దేశంలో పోషణ లోపం లేకుండా చూద్దాం, ఈ కార్యక్రమంలో చేగుంట పైనీ సువర్ణ, చేగుంట అంగన్వాడి టీచర్స్ గ్రూప్, ఎస్ రేణుక, పద్మ, వాణి, సుగుణ, కొండి మమత, డాక్టర్ అనిల్ కుమార్ పి హెచ్ సి బృందం గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు,



# చిన్న మండవ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ .

**సికె న్యూస్ చింతకాని ప్రతినిధి. జి పిచ్చయ్య :** తెలంగాణ రాష్ట్రం ఉపముఖ్యమంత్రి వర్యులు గౌ: మల్లు భట్టివిక్రమార్క సిపారసు మేరకు మండల పరిధి చిన్న మండవ గ్రామంలోని అనారోగ్య నిమిత్తం వివిధ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న లబ్ధిదారులు బంధం ధనమ్మ -31500రు, వడ్డెబోయిన వెంకటేశ్వర్లు 60000రు, గుండ్ల ప్రవీణ్ 22500రు,నారపొగు ఏసోబు 18500రూపాయలు మొత్తం 1,32500రూపాయల చెక్కులను గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు గ్రామ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మరీదు రామకృష్ణ గౌడ్, పర్చగాని సతీష్, ఆత్మకూరి రవికుమార్, మొగిలి వెంకటేశ్వర్లు, దోకుపర్తి గోపాలరావు,పర్చగాని సీతయ్య, వలపట్ల రమేష్,తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు గ్రామస్తులు భట్టి కి ధన్యవాదములు తెలిపారు.



# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా అటుకుల  బతుకమ్మ వేడుకలు.

- దసరా ఉత్సవాల్లో బతుకమ్మ -
- మహిళా శక్తి, ఐక్యతకు ప్రతీక.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), సెప్టెంబర్ 23, జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల భాగంగా రెండవ రోజు అటుకుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. తెలంగాణ సాంప్రదాయాలు, సంస్కృతి స్ఫురించేలా బతుకమ్మల అలంకరణ, పాటలు, నృత్యాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, బీసీ సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి బతుకమ్మ పూజలో పాల్గొన్నారు.బతుకమ్మ పాటలతో ప్రాంగణం అంతా మార్మోగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక. ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాదు, మహిళల సాధికారతకు, సమాజంలో వారి పాత్రకు ప్రతీక అని అన్నారు. పూలతో తయారు చేసిన బతుకమ్మ ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు సూచిక అని, బతుకమ్మ పాటలు మన ఆత్మీయతను, పరంపరలను కొత్త తరాలకు చేరవేసే శక్తివంతమైన సాధనం అన్నారు.స్వయం సహాయక సంఘాల మహిళలు తమ కృషి, ప్రతిభతో కుటుంబ అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనలో కీలక పాత్ర పోషిస్తున్నారు అని, ఇలాంటి సాంప్రదాయ పండుగలు మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో, పరస్పర ఐక్యతను బలపరచడంలో తోడ్పడతాయి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత, గ్రామీణ అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణ దిశగా పలు చర్యలు చేపడుతోంది. అందులో బతుకమ్మ పండుగ ప్రత్యేక స్థానం కలిగి ఉంది అని, ప్రతీ ఒక్కరూ ఈ పండుగను పర్యావరణ హితంగా సమైక్యతతో జరుపుకోవాలి  అని కలెక్టర్ అన్నారు.స్వచ్ఛతాహి సేవ  - 2025 లో భాగంగా స్వచ్ఛోత్సవ్ - పక్షోత్సవాలు లో ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్ లో అధికారులతో కలిసి కలెక్టర్ సెల్ఫీ ఫోటో దిగారు.

ఈ వేడుకలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలతా లేనినా, జిల్లా వైద్యశాఖ అధికారి జయలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, మెప్మా పీడీ రాజేష్, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు,  ఐడిఓసి సిబ్బంది ఇతర శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 23, మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో  జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై చర్చ జరిగింది.

కలెక్టర్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని  విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో వైద్యాధికారుల సహకారంతో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి, అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని, డీ- అడిక్షన్ సెంటర్ ద్వారా అవసరమైన చికిత్స అందించాలని తెలిపారు.

అటవీశాఖ అధికారులు, వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి, గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే, ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు సూచనలు జారీ చేయడం జరిగింది.

ఇంటర్ కళాశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగ వల్ల కలిగే నష్టాలపై ఈ వారం లో ప్రణాళికలు రూపొందించాలని, యువత, విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అని అన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదట దశలోనే కట్టడి చేయాలని, కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లు, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు.

అదనంగా, యువతలో రక్తదానం అవగాహన కల్పించి రక్తదాన శిబిరాలు, అనీమియ పరీక్షలు నిర్వహించమని, నర్సింగ్, ఎన్ సి  సి శిక్షణ ద్వారా యువతకు మార్గనిర్దేశం చేయాలని, మాదకద్రవ్య నియంత్రణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, యంత్ర పరికరాలు సమకూర్చేందుకు అవసరమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

సమావేశంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, ఇంటర్మీడియట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భద్రాచలం టు గౌరెల్లి హైవే రోడ్డులో భూమిని కోల్పోయిన రైతులు జిల్లా కలెక్టర్ ఆఫీసులో డిటికి  వినతి పత్రం అందజేత.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 23. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గ్రామస్తులైన. సంఘం ప్రొద్దుటూరు. ఎదుల్లగూడెం.రెడ్ల రేపాక. మల్లేపల్లి రైతులు ఈరోజు జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసినారు. రైతులు మాట్లాడుతూ గౌరెల్లి టు భద్రాచలం రోడ్డు నిర్మాణం భాగంలో మా యొక్క వ్యవసాయ భూములను సుమారుగా 180 ఎకరాలను కోల్పోతున్నామని. ఇందులో దాదాపు 150 మంది చిన్న సన్నకారు రైతుల%శీ% ఉన్నామని.ఇటి వ్యవసాయ భూములకు బహిరంగ మార్కెట్లో దీని విలువ సుమారుగా ఒక కోటి నుంచి కోటి యాభై లక్షల రూపాయల వరకు ఉన్నదని. కావున మీరు దయచేసి బహిరంగ మార్కెట్ విలువను దృష్టిలో పెట్టుకొని భూములు కోల్పోయిన రైతులకు తగిన విధంగా న్యాయం చేయగలరని మీడియా ద్వారా వేడుకుంటున్నాము అని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో రైతులు కందుల తానేష్ గౌడ్, కొలన వెంకటరెడ్డి,కే అంజయ్య,నోముల మహేందర్ రెడ్డి,గూడూరు యాదిరెడ్డి ,బి మోహన్ రెడ్డి,పి వెంకట్ రెడ్డి డి బిక్షపతి రెడ్డి ఇన్ రమేష్ పి సత్తిరెడ్డి ఇన్ సతీష్ కే లింగస్వామి కే నరేష్ ఇన్ మల్లయ్య  జి వెంకట్ రెడ్డి కే ఎల్లయ్య పీ కిష్టయ్య జై ఆదిరెడ్డి జి లక్ష్మారెడ్డి జి మోహన్ రెడ్డి కె వాసుదేవ రెడ్డి ఆర్కే రెడ్డి వీరేష్ రెడ్డి వీరేందర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నూతన గృహాన్ని ప్రారంభించిన సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి



సెప్టెంబర్ 23 (సి కే న్యూస్) చేగుంట:వల్లూరు గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంగళవారం నాడు గ్రామంలో నూతన గృహాన్ని ప్రారంభించిన ముఖ్య అతిథి దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు, మరియు పెద్దలకు పెన్నిధి వరం లాంటి సిఎంఆర్ఎఫ్ చెక్కులు 3,50,000 వేల రూపాయలు అర్హులకు అందజేశారు, అలానే దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల భాగంగా పట్టణ కేంద్రంలో నెలకొల్పిన శ్రీ దుర్గాభవాని అమ్మవారిని దర్శించుకున్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్  సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి,  ప్రాంగణంలో భక్తులు తో, ప్రత్యేకంగా దుర్గాదేవి మాలలు ధరించిన, భక్తులతో కలిసి  అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా  ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సన్మానం చేశారు, ఈ సందర్బంగా వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ అమ్మవారి దగ్గర తొమ్మిది రోజులపాటు, రోజుకో అవతారంలో, అమ్మవారు భక్తు లకు ప్రత్యేక దర్శన ఇస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమం వడ్ల నవీన్ కుమార్, మాసాయిపేట శ్రీనివాస్, కొండి శ్రీనివాస్, ఆంజనేయులు,సాయికుమార్ గౌడ్, మోహన్ నాయక్, స్వాములు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షానికి కూలిన ఇల్లును పరామర్శించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :చింతకాని మండలం నాగిలిగొండ గ్రామానికి చెందిన చాట్ల మరియదాసు నివాసం ఉంటున్న ఇల్లు అకాల వర్షానికి దెబ్బతిని కూలిపోవడం జరిగింది ఆ యొక్క ఇంటిని పరామర్శించి గ్రామ పరిపాలన అధికారి తో మాట్లాడి రేషన్ ద్వారా వారికి 50 కేజీల బియ్యం ఇప్పించడం జరిగింది ఇట్టి విషయాన్ని పై అధికారుల శ్రీ బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి వారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చు లాగా ప్రయత్నం చేయడం జరుగుతుందని గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు అన్నారు.. ఈ యొక్క కార్యక్రమములో అధికారులు గ్రామ సెక్రెటరీ కవిత, నూతన జిపిఓ సంపత్ మరియు

గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్, కోశాధికారి పంది మురళి, మార్కపూడి.వెంకట్, చాట్ల బాబు, చాట్ల పెద్దరాధయ్య,  బాధితులను పరామర్శించినారు.. బాధితులు మాట్లాడుతూ  డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చొరవ తీసుకొని తమకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

## తాసిల్దార్ని సన్మానించిన రిటైర్డ్ తాసిల్దార్.



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య

చింతకాని మండల నూతన తాసిల్దార్  బాబ్జి ప్రసాద్ ను రిటైర్డ్ తాసిల్దార్ కూరపాటి అనంతరాజు ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో గిరధావర్లు జగదీష్ ,ఏకవీర,  రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, బిజెపి మండల కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వరరావు, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు ఎల్లంపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## పాతర్లపాడు లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులుపంపిణి.



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు పాతర్లపాడు గ్రామానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 1,31, 000 రూపాయల చెక్కులను మంగళవారం రోజున పాతర్లపాడు లో అందించడం జరిగినది చెక్కులు అందించిన వారిలో మాజీ ఎంపీటీసీ సభ్యులు బొర్రా ప్రసాద్ రావు గ్రామ అధ్యక్షులు బి శేషగిరిరావు  మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాస్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మరియు  కార్యకర్తలు మద్దినేని నాగేశ్వరరావు కొత్తపెల్లి వెంకటేశ్వర్లు చిన్నబ్బాయి బి లక్ష్మీనారాయణ బత్తుల ప్రసాదు బత్తుల సుధా నల్లబోతు వెంకటేశ్వర్లు గుప్తా రామారావు జక్కుల పకీరు నన్నే బోయిన సత్యం పిల్లల మరి సత్యనారాయణ కొత్త పెల్లి వెంకటేశ్వర్లు తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు బి అచ్చయ్య వల్లం కొండా వెంకట్రావు టిడిపి నాయకులు తాళ్లూరు రాము మల్లాది సుధాకర్ మరియు లబ్ధిదారులు కోరట్ల పద్మ బొడ్డు శీను గుడ్ల కృప జ్యోతి చల్లా రాములమ్మ ఉసికల శాంతమ్మ నాయుడు రూప లు చెక్కులు అందుకొని బట్టి కి కృతజ్ఞతలు తెలియజేశారు

## మత్కపల్లి గ్రామానికి 40 కరెంటు  స్తంభాలు మంజూరు చేసిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య

మత్కేపల్లి గ్రామ అభివృద్ధి పట్ల ఎల్లప్పుడూ కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క

మత్కేపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అభ్యర్థన మేరకు గ్రామంలో ప్రస్తుత అవసరాలు దృష్టిలో ఉంచుకొని 40 కొత్త కరెంటు స్తంభాలు మంజూరు చేయడం ద్వారా ప్రజల దీర్ఘకాలిక సమస్య పరిష్కారమైంది.

గ్రామ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ఎల్లప్పుడూ కృషి చేస్తున్న భట్టి విక్రమార్క కి మత్కపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకుంటున్నాము.

## ఎస్.ఎం. సేగల్ ఫౌండేషన్ మరియు హెచ్డిఎఫ్‌సి బ్యాంక్ పరివర్తన్ ఆధ్వర్యంలో జైత్రం తండాలో జి .ఏ. పి సమావేశం




సెప్టెంబర్ 23 (సీ కే న్యూస్) చేగుంట / చెగుంట మండలంలోని జైత్రం తండా గ్రామంలో ఈరోజు ఎస్.ఎం. సేగల్ ఫౌండేషన్ మరియు హెచ్డిఎఫ్‌సి బ్యాంక్ పరివర్తన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జి ఏ పి (గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్) సమావేశం నిర్వహించబడింది.

ఈ సమావేశంలో టెక్నికల్ నిపుణులు నాగేశ్ మరియు రమేష్ రైతులకు వరి పంటలో ప్రతి దశలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మట్టిపరీక్ష ప్రాముఖ్యత, మట్టిలో సూక్ష్మజీవులు, ఎన్‌పీకే మోతాదు వంటి అంశాలను వివరించారు. రైతులు తమ అనుభవాలను పంచుకుంటూ ప్రశ్నలు అడిగి చురుకైన చర్చలో పాల్గొన్నారు.

ప్రాజెక్ట్ మేనేజర్ గౌతమ్  రైతులను ఉత్సాహపరుస్తూ మాట్లాడుతూ రైతులు ఆధునిక పద్ధతులను స్వీకరించి, శాస్త్రీయ పద్ధతులను పాటిస్తే పంట దిగుబడులు గణనీయంగా పెరుగుతాయి. ప్రతి రైతు మట్టిపరీక్షలు చేసి, సిఫారసు చేసిన విధంగా ఎరువులు మరియు సూక్ష్మ పోషకాలు వాడితే దీర్ఘకాలిక లాభాలు పొందవచ్చు” అని సూచించారు.

ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసినవారు:

ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీ మిథిలేశ్ కుమార్ జైత్రం తండా ఇన్‌చార్జ్
వ్యవసాయ నిపుణుడు శ్రీ మనీదీప్ ఎం ఐ ఎస్ స్పెషలిస్ట్ శ్రీమతి ప్రజ్ఞా సిరి
కమ్యూనిటీ మొబిలైజర్ శ్రీ రఘువేందర్

సమావేశాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చడానికి క్విజ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఇందులో రైతులు ఈ రోజు సమావేశంలో చర్చించిన అంశాలు, అలాగే పాడి పాప్ కిట్లు, పంట విభిన్నీకరణ కిట్లు మరియు ప్రాజెక్ట్ సంబంధిత అవగాహన అంశాలపై ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు.విజేతలకు పాప్ కిట్లు బహుమతులుగా అందజేయబడ్డాయి. ఈ బహుమతులను గ్రామ కార్యదర్శి, నాగేశ్, రమేష్ పంపిణీ చేశారు.

రైతులు ఈ సమావేశాన్ని ఆనందంగా ఆస్వాదించి, వ్యవసాయంలో కొత్త పద్ధతులను తెలుసుకునే మంచి అవకాశంగా వారు భావించారు.

## చింతకాని నూతన తాసిల్దార్ కు సత్కారం



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :చింతకాని మండలం నూతన తాసిల్దారిగా బాధ్యతలు చేపట్టిన బాబ్జి ప్రసాద్ కి చింతకాని మండల తెలుగుదేశం పార్టీ బృందం వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువుతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు నాన్నక రామారావు కోశాధికారి మల్లెల సత్యనారాయణ సీనియర్ నాయకులు గంట సత్యనారాయణ మరియు మండల గ్రామ టిడిపి నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు చింత నిప్పు ఉమారావు లగడపాటి నాగేశ్వరరావు తాళ్లూరి రాము బండి ప్రసాదు కూచిపూడి సతీష్ గురజాల మాధవరావు చింతనిపు ఉమా రావు ఎస్ అప్పారావు షేక్ పటాన్ సొంద్ మరియు మండల తెలుగు రైతు నాయకులు పెంటల రామారావు కొండా దుర్గా శంకర్ దాసరి లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే గారిపై చేసే అనుచిత వాక్యాలు మానుకోవాలి.

- జి జె ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 23.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో జి జే ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

సంగం గ్రామంలో ధాన్య లక్ష్మీ రైస్ ఇండస్ట్రీస్ లో ధాన్యం కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై స్థానిక ఎమ్మెల్యే కు ఎలాంటి సంబంధం లేదని . ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై కొందరు చేసే అసత్యపు ఆరోపణలను మానుకోవాలని అవకతవకలు చేసిన వారు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదరణలతో తప్పించుకున్నారని కొందరు పని కట్టుకొని ఆరోపించడం సరైనది కాదని.

ధాన్యం కొనుగోళ్లలో ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణలు అర్ధరహితం అని జి జే ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి ఎమ్మెల్యే పై వచ్చిన ఆరోపణలను ఖండించినారు. ఎమ్మెల్యే గారు సంఘం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరుకుంటూ మీడియా ద్వారా మాట్లాడినారు.

## హలో షాద్ నగర్ జర్నలిస్ట్... ఛలో కందుకూరు శుభం గార్డెన్స్

- సంఘటితంగా ఉందాం నవ సమాజాన్ని నిర్మిద్దాం.!
- తరలి రండి జర్నలిస్టు సోదరులారా
- 26న జరిగే టిడబ్ల్యూ జేఫ్ 3వ మహాసభను విజయవంతం చేద్దాం...
- స్థానిక దేవి గ్రాండ్ హెూటల్లో సమావేశం



సి కె న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 23:హలో షాద్ నగర్ జర్నలిస్ట్... ఛలో కందుకూరు శుభం గార్డెన్స్...అంటూ జర్నలిస్టులందరినీ సమూహబద్ధంగా పాల్గొని,మన ఐక్యతను,శక్తిని చాటుదామని పిలుపునిచ్చారు.టిడబ్ల్యూజేఎఫ్. షాద్ నగర్ యూనియన్ సభ్యులు..ఈ నెల 26న కందుకూరులో జరిగే మూడవ మహాసభను విజయవంతం చేద్దామని కోరుతూ పట్టణంలోని దేవి గ్రాండ్ హెూటల్లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.మహాసభలో పాల్గొనడం ద్వారా జర్నలిస్టులు తమ సమస్యలను సమగ్రంగా చర్చించుకోవచ్చు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ఈ మహాసభ యొక్క ముఖ్య లక్ష్యం సోదరులారా కదలిరండి మహాసభను విజయవంతం చేయండి.ఈ సమావేశంలో టీడబ్ల్యూజె ఎఫ్ కార్యదర్శి డివిజన్ నరేష్, టీ డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు రాకేష్, భైరమోని మహేష్, సాయి నాథ్ రెడ్డి, కృష్ణ, ఎస్బి బాలు, దిర్శనం శంకర్, ఇక్బాల్,వానరసి జగన్, రవి తేజ,మల్లేష్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు.యూరియా పంపిణీని పరిశీలించిన ఎస్సై వీరేందర్

సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య
చింతకాని.మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం చింతకాని ఎస్ఐ వీరేందర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు మధ్యలో కూపన్ల పంపిణీ చేశారు. అనంతరం రామకృష్ణాపురం గ్రామంలో రైతులకు ఒక యూరియా కట్ట చొప్పున 110 కట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సువర్ణ బాబు. కానిస్టేబుల్ శ్రీనివాస్.సొసైటీ డైరెక్టర్లు. సొసైటీ సీఈఓ శ్రీనివాసరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు






## నందిగామ టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు విలేకరుల సమావేశం

- ఈనెల 26న జరిగే టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలి
- విలేకరుల సమావేశంలో సీనియర్ జర్నలిస్టు దార యాదయ్య.



సికె న్యూస్ విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడంలో జర్నలిస్టుల కృషి ఎనలేనిదని నందిగామ సీనియర్ జర్నలిస్ట్ ధార యాదయ్య అన్నారు. మంగళవారం నందిగామ మండల కేంద్రంలో నందిగామ టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 26న కందుకూరులో జరిగే టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలను విజయవంతం చేసేందుకు జర్నలిస్టులందరూ భారీ సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సార రవికుమార్, శ్రీహరి గౌడ్,సందీప్,చంద్రశేఖర్,వెంకటేష్ గౌడ్, అగ్గి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్, భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలభిషేకం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 23,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైనార్టీల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, సీఎం కొత్తగా మైనార్టీ ల కోసం పథకాలు ప్రారంభించటం మైనార్టీలకు సంతోషకరమైన వార్తగా భావించి ఈరోజు భద్రాచలం అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదేం వీరయ్య క్యాంప్ కార్యాలయం నందు భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. డిప్యూటీ సీఎంభట్టి విక్రమార్క గారి చిత్రపటాలకు పాలభిషేకం. చేయటం జరిగింది.

ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పేరుతో...


ఒంటరి మహిళలు, వితంతువులు, విడాకులు పొందిన మహిళలు, అనాథలు, అవివాహిత మహిళలకు రూ. 50,000 సహాయం అందివ్వడం. అలాగే చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభించడానికి, స్వయం ఉపాధి కల్పించుకోడానికి ఇది ఉపయోగ పడుతుందని రేవంతన్నా కా సహారా కింద ఫకీర్, దూదేకుల వంటి వెనుకబడిన మైనారిటీ వర్గాలకు రూ. లక్ష గ్రాంట్ తో మోపెడ్స్ అందివ్వటం వారు తమ జీవనోపాధిని మెరుగుపర్చుకోవడానికి పేద మైనార్టీ లకు ఈ పథకం సహాయపడుతుంది.

ఈ అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలియపరుస్తూ......

భద్రాచలం పట్టణం ముస్లిం మైనారిటీ అధ్యక్షులు అలీమ్ మాట్లాడుతూ మైనారిటీ సోదర సోదరీమణులు అందరూ ఈ పథకాల కోసం అక్టోబర్ 6 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ పథకాలకు రూ.30కోట్లు నిధులు కేటాయించారు. రిజిస్ట్రేషన్ సెప్టెంబర్ 19, 2025 నుంచి అక్టోబర్ 6, 2025 వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవాల్సిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ సెల్ గౌరవ అధ్యక్షులు ఎస్కే. ఉస్మాన్. అధ్యక్షులు ఎస్కే. అలీమ్. కార్యదర్శి ఎస్కే.ఖాసీం పాషా. ఎస్కే.సైరుద్దీన్ . ఎస్కే.మస్తాన్. సయ్యది యాకుబ్ పాషా.భార్గవ్.పవన్ కుమార్. రమేష్. యండి.బాబాజీ పాల్గొన్నారు

## విద్వేషాలు విభేదాలు సృష్టించి మతాల మధ్య చిచ్చు పెట్టొద్దు



- దుర్మార్గులను భగవంతుడే శిక్షిస్తాడు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- లింగారెడ్డి గూడ వద్ద శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణం -విగ్రహ ప్రతిష్ట
- ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే వంతుగా రూ. 3 లక్షలు విరాళం అందజేత
- నిస్వార్థ సేవకుడు ఆంజనేయుడు
- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

సి కె న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 23:తన సృష్టి లోని జీవులకు బాధలు హెచ్చినప్పుడు, లోకంలో పాపం హద్దు మీరినప్పుడు, దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడం కోసం భగవంతుడు జీవుల రూపంలో అవతరించి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేస్తూ ఉంటాడనీ లోకంలో అధర్మం ప్రబలినపుడు భగవంతుడే స్వయంగా శిక్షిస్తాడని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.

ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామంలో మంగళవారం ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామ వాస్తవ్యులు మాజీ ఎమ్మెల్యే ఆధ్యాత్మికవేత్త బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో జరిగిన పూజ హెూమాల కార్యక్రమానికి పలువురు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజల అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆలయ అభివృద్ధికి మూడు లక్షల రూపాయలను స్వయంగా బక్కని నర్సింహులు చేతులు మీదుగా దేవాలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరు విద్వేషాలకు విభేదాలకు తావు ఇవ్వకుండా అవి సృష్టించకుండా కలిసిమెలిసి మెలగాలని సూచించారు. ఈ లోకంలో ఆధ్యాత్మికమే మనిషికి సరైన మార్గం అని అన్నారు. దేవాలయాలను గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్మించడం భక్తి మార్గంలో ప్రజలను దారి మళ్ళించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆధ్యాత్మిక చింతనలో గ్రామానికి ఆధ్యాత్మిక అండగా నిలబడడం మంచి పరిణామం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవాటు చేసుకోవాలని సూచించారు మంచి మార్గంలో నడవాలని స్వార్థం కోసం ఇతరులను ఇబ్బంది పెట్టడం సరికాదని అలా చేస్తే దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం భగవంతుడే స్వయంగా చర్యలు పూనుకుంటాడని ఎమ్మెల్యే ఆధ్యాత్మిక ధోరణితో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పెద్ద చిన్న అనే గౌరవాలను అలవర్చుకోవాలని కోరారు.

నిస్వార్థ సేవకుడు ఆంజనేయుడు..

మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు..

శ్రీరాముడి సేవకుడిగా నిరంతరం ఆయన వెన్నంటే ఉన్నాడు.. కానీ ఏనాడు పదవులు కోరలేదు.. ఆస్తులు ఆశించలేదు.. అలాంటి ఆంజనేయ స్వామి ఆదర్శంగా నేటి రాజకీయాలు ఉండాలని కోరుకుంటున్నానని టీడిపి పోలీస్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డిగూడెంలో ఆలయ పునర్నిర్మాణం, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏ పురాణ ఇతిహాసాలను తిరిగేసిన ఆంజనేయ స్వామి చరిత్ర ప్రత్యేకంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఎప్పుడో తాతల కాలంలో నిర్మించిన పురాతన ఆలయం రహదారి విస్తరణ కారణంగా తొలగించాల్సి వస్తే ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. ఇందులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా భాగస్వామిగా ఉండడం, ఆర్థికంగా సహకరించడం అభినందనీయమని అన్నారు. ఆలయాల పట్ల వృద్ధులలో ఇంకా భక్తిశ్రద్ధలు ఉన్నాయని, యువకులు ఇంకా భక్తిశ్రద్ధలను పెంచుకొని ఆధ్యాత్మిక మార్గంలో నడిచి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, భీశ్వ రామకృష్ణ, లింగారెడ్డిగూడెం అశోక్, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి బాలరాజు గౌడ్ రఘునాయక్ తాటి మల్లేష్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

## పిల్లికుంట తండా అంగన్వాడిలో పోషణ మాసంలో స్వదేశీ వంటకాలలు,బొమ్మల ప్రాధాన్యంపై అవగాహన

సి కె న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 23:రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం వెలిజర్ల సెక్టార్‌లోని,పిల్లి కుంట తండా అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ లో భాగంగా పోషణ మాసం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు, కిశోర బాలికలకు పోషకాహారం ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై అవగాహన కల్పించారు. అలాగే స్వదేశీ బొమ్మలు, వంటకాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ అవి పిల్లల ఆరోగ్యకరమైన అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ కే. సుజాత, ఆశావర్కర్ పి. శ్రీణిత, ఆయమ్మ పి. సువాలి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తల్లులు, కిశోర బాలికలు ఉత్సాహంగా పాల్గొని పోషణ మాసం కార్యక్రమాన్ని మరింత ప్రాముఖ్యం చేకూర్చారు.





## ధాన్యం కొనుగోళ్లలో ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణలు అర్ధరహితం.

- జి జె ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 23. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామంలో జి జే ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

సంగం గ్రామంలో ధాన్య లక్ష్మీ రైస్ ఇండస్ట్రీస్ లో ధాన్యం కొనుగోళ్లలో జరిగిన అవకతవకలపై స్థానిక ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదని. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై కొందరు చేసే అసత్యపు ఆరోపణలను మానుకోవాలని అవకతవకలు చేసిన వారు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదరణలతో తప్పించుకున్నారని కొందరు పని కట్టుకొని ఆరోపించడం సరైనది కాదని. ధాన్యం కొనుగోళ్లలో ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణలు అర్ధరహితం అని జి జే ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి ఎమ్మెల్యే పై వచ్చిన ఆరోపణలను ఖండించినారు. ఎమ్మెల్యే గారు సంఘం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరుకుంటూ మీడియా ద్వారా మాట్లాడినారు.

## పతాంజలి యోగ సెంటర్ ప్రాంగణంలో దుర్గామాత రెండవ రోజు పూజ కార్యక్రమాలు

- దుర్గామాత చల్లని దీవెనలు అందరిపై ఉండాలి
- సీనియర్ జర్నలిస్టు లక్కాకుల రమేష్ కుమార్
- పూజ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం



సి కె న్యూస్ షాద్ నగర్:సెప్టెంబర్ 23:భక్తులపై దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా పుష్కలంగా ఉంటాయని ఆ తల్లి కరుణ కటాక్షాలతో లోకం సుభిక్షంగా ఉంటుందని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు సూర్య టౌన్ రిపోర్టర్ లక్కాకుల రమేష్ కుమార్ అన్నారు. పట్టణంలోని మల్లికార్జున కాలనీ లో పతాంజలి యోగ సెంటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవాలలో రెండవ రోజు పూజ హెూమం కార్యక్రమాల్లో లక్కాకుల రమేష్ కుమార్ భారతీయ దంపతులు అదే విధంగా ఇరువెంటి నవీన్ కుమార్ దంపతులు తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టు లక్కాకుల రమేష్ కుమార్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గంలో సకాలంలో వానలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. సమాజంలో అందరూ చల్లగా ఉండాలని అందరూ ఆరోగ్యలతో యోగక్షేమంగా ఉండాలని కోరారు. యోగ పతాంజలి సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఈ కార్యక్రమాలు ఎంతో ఆధ్యాత్మిక చింతనతో ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను తదితరులను ప్రశంసించారు..

## ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణలు అర్ధరహితం.

- జి జె ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 23.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంగెం గ్రామంలో జి జే ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.
ధాన్యానికి ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదు.
ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పై కొందరు చేసే అసత్యపు ఆరోపణలను మానుకోవాలని. అవకతవకలు చేసిన వారు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదరణలతో తప్పించుకున్నారని కొందరు పనికట్టుకొని ఆరోపించడం సరైనది కాదని. ఎమ్మెల్యే పై వచ్చే ఆరోపణలు అర్ధరహితం అని జి జే ఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కీసరి కిరణ్ రెడ్డి. ఆరోపణలు ఖండించినారు. ఎమ్మెల్యే గారు సంగెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని మాట్లాడినారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు.

- అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు పోలీస్ కమిషనర్ ఆదేశాలతో సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు.
- ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ఇసుక నిత్యం అందుబాటులో ఉంటుంది.
- అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు ప్రజల సహకరించాలి.
- విలేకరుల చిట్ చాట్ లో రూరల్ సీఐ మధు.




సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం, మధిర రూరల్, బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో వైరా నది నుండి కట్టలేరు నుండి ఇతర నదుల నుండి ఇసుకను అక్రమ రవాణా చేపడితే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకోవడం తోపాటు సంబంధిత ట్రాక్టర్లను సీజ్ చేయటం జరుగుతుందని మధిర రూరల్ సీఐ డి.మధు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక రూరల్ సిఐ కార్యాలయంలో విలేకర్ల చిట్ చాట్ లో వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు మధిర రూరల్ సర్కిల్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఆ రూరల్ పరిధిలోని చిలుకూరు సాయి పురం మాటూరు రామన్నపాలెం ప్రాంతాలలో ప్రత్యేక చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయటం జరిగిందని సిఐ మధు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు యధాతధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక వారి వారి ప్రాంతాల్లోని వారికి అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అక్రమ ఇసుక రవాణా నియంతరంలో ప్రజలు కూడా సహకరించాలని సూచించారు.

## శ్రీ లలిత పరమేశ్వరి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఐటీడీఏ పీవో రాహుల్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 23,భద్రాచలంలోని శాంతినగర్ కాలనీలో గల శ్రీ లలిత పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగు న్నాయి. ఉత్సవాలలో అమ్మవారు రోజుకు ఒక అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. రెండవ రోజైన నేడు అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయానికి ఐటీడీఏ పీవో రాహుల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయం వద్దకు వచ్చిన పిఓ కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయంలోని అమ్మవారి ఎదుట ప్రత్యేక పూజలు చేశారు. శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ముద్దపప్పు బతుకమ్మ వేడుకలు.

- పాల్గొన్న అదనపు కలెక్టర్ మరియు శిక్షణ కలెక్టర్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 23,దసరా సంబరాల్లో భాగంగా మూడవ రోజు జరుపుకునే ముద్దపప్పు బతుకమ్మ వేడుకలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.
ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ , శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ హాజరై, మహిళా ఉద్యోగులతో కలిసి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పూజలో పాల్గొని ఆడి, పాడారు. సంప్రదాయం ప్రకారం చామంతి, మందార, సీతమ్మజడ, రామబాణం వంటి పూలతో మూడంతరాలలో బతుకమ్మను నిర్మించి, తామర పాత్రల్లో కళాత్మకంగా అలంకరించారు.
మహిళా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పూలతో బతుకమ్మను అందంగా అలంకరించడమే కాకుండా భక్తి భావంతో నృత్యాలు, ఆడిపాడుతూ సాంప్రదాయ పద్ధతిలో పూజలు చేశారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా జానపద గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో కార్యక్రమం మరింత రసవత్తరంగా సాగింది.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం వల్ల సాంఘిక ఐక్యత బలపడుతుందని పేర్కొన్నారు. అలాగే ముద్దపప్పు బతుకమ్మ సమర్పణ ఆరోగ్యం, ఐశ్వర్యం, కుటుంబ శ్రేయస్సుకు దోహదం చేస్తుందనే విశ్వాసాన్ని అన్నారు.
శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ , ఇటువంటి పండుగలు ఉద్యోగుల మధ్య సఖ్యత, సామరస్య వాతావరణాన్ని పెంచుతాయని, కార్యాలయ వాతావరణంలో ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు.
ఈ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనీనా, వైద్య శాఖ సిబ్బంది, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో బాణసంచా దుకాణాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి: పోలీస్ కమిషనర్ సునీల్ దత్.



సికె న్యూస్ చింతకాని ప్రతినిధి జి పిచ్చయ్య :ఖమ్మం కమిషనరేట్ పరిధిలో బాణసంచా దుకాణాలు పెట్టుకోదలచిన వ్యాపారులు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 01 తేది సాయంత్రం లోపు ఆయా డివిజన్ పరిధిలోని ఏసీపీ (అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్) కార్యాలయాల్లో సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని, అనుమతి పొందాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ, నగర పాలక శాఖ, అగ్నిమాపక శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.
ధరఖాస్తుతో పాటు %ాజు%-5 ఫామ్, సెల్ఫ్ అఫిడవిట్ , చలానా రిసీప్ట్,. ఆధార్ కార్డ్ , ఫోటో జతపరచి ఏసీపీ కార్యాలయంలో అందజేయాలన్నారు.
అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ సునీల్ దత్ హెచ్చరించారు.

## ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ...





- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కలెక్టరేట్ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దంపతులు

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, సెప్టెంబర్-24:
తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
మూడవ రోజు మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో వైద్య శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు.
బతుకమ్మ వేడుకలలో కలెక్టర్ సతీమణితో కలిసి ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట, పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు.
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు.
ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం విద్యార్థినులు, వైద్య శాఖ ఉద్యోగినులు, సిబ్బంది, అందరూ పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు.





## గర్భిణీ బాలింతలు పోషకాహారం తీసుకోవాలి








సెప్టెంబర్ 23 (సీకే న్యూస్)చేగుంట /చేగుంట మండల కేంద్రంలో పి హెచ్ సీ, లో పోషణ మాసం వేడుకలు చేగుంట గ్రూప్ అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు, సూపర్వైజర్ షైనీసువర్ణ మాట్లాడుతూ మంచి పోషణ మంచి ఆరోగ్యం ఐసిడిఎస్ లో అందిస్తున్నము గర్భిణీలు బాలింతలు మంచి పోషకాహారం తీసుకోవాలి కిశోర బాలికలు కూడా మంచి పౌష్టిక ఆహారం తీసుకుంటే అనీమియా నుండి కపబడతము అన్నం తినే ఆహారం ఎలా ఉండాలో తెలియజేయడంతో పాటు గర్భిణీ బాలింతలు హాలో పోషకాహారం మరియు ఆహార తినవలసినవి ఎన్నోరకాలు ఉంటాయి శరీరంలో రక్తంలో ఐరన్ లోపం నివారించడానికి మొదలైన వాటి గురించి వివరించడం జరుగుతుంది ముఖ్యంగా పప్పు దినుసులు ఆకుకూరలు ఉడికిన కోడిగుడ్లు లాంటివి గర్భిణీలు బాలింతలు ఎక్కువ తీసుకోవాలి, మన దేశంలో పోషణ లోపం లేకుండా చేద్దాం అని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో చేగుంట సూపర్వైజర్ షైనీ సువర్ణ, చేగుంట అంగన్వాడి టీచర్స్ గ్రూప్, ఎస్ రేణుక, పద్మ, వాణి, సుగుణ, కొండి మమత, డాక్టర్ అనిల్ కుమార్, ఏఎన్ఎం నాగమణి, పి హెచ్ సి బృందం గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు,

## బోడు ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన టిప్పర్ అసోసియేషన్ నాయకులు



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్)సెప్టెంబర్ 23 ,టేకులపల్లి మండలం బోడు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై పి. శ్రీనివాస్ రెడ్డి, బదిలీపై వెళ్తున్న శ్రీకాంత్ ను కోయగూడెం ఓసి టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు నెలవెల్లి నరసింహారావు, ఉపాధ్యక్షులు, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి అరవ వెంకటేష్ లు మంగళవారం మర్యాద పూర్వకంగ కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరు ఎస్సైలను శాలువాలతో సన్మానం చేశారు.

# పాఠశాలలో పిల్లలకు సమగ్ర విద్య అందించడమే లక్ష్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నిర్దేశిత లక్ష్యం మేరకు ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలు వంద శాతం పూర్తి చేయాలి
- డిసెంబర్ చివరి నాటికి ఎఫ్.ఎల్.ఎన్. లో గణనీయమైన మార్పు సాధించాలి
- కంప్యూటర్ల మరమ్మత్తు పనులు వేగంగా పూర్తి చేయాలి
- దసరా తర్వాత 30 రోజుల పాటు Every Child Reads ప్రత్యేక కార్యక్రమం అమలు
- విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**
పాఠశాలలో పిల్లలకు సమగ్ర విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యా శాఖపై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షించి ఎఫ్.ఎల్.ఎన్., ఆధార్, అపార్ అప్డేషన్, ఎఫ్.ఆర్.ఎస్., భవిత సెంటర్, మధ్యాహ్న భోజనం, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ తెలిపారు.
ఎఫ్.ఆర్.ఎస్. అమలులో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. మన జిల్లాలో 90 శాతం ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు జరిగేలా కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎఫ్.ఆర్.ఎస్. అమలులో జాబితాలో క్రింది నుంచి ఉన్న పది కాంప్లెక్స్ సి.ఆర్.పి. లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
ప్రాథమిక విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించేందుకు చేపట్టిన ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వారి పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు పరిశీలించాలని అన్నారు.
దసరా తర్వాత ప్రతి వారం డి.ఈ.ఓ. ఆధ్వర్యంలో 4, సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్, ఎం.ఈ.ఓ ల ఆధ్వర్యంలో 6, కాంప్లెక్స్ హెచ్.ఎం. పరిధిలో 5 పాఠశాల లను సందర్శించి ఎఫ్.ఎల్.ఎన్. అమలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సమగ్రమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ డిసెంబర్ చివరి నాటికి ఖమ్మం జిల్లా విద్యార్థుల ఎఫ్.ఎల్.ఎన్. మరింత మెరుగయ్యేలా చూడాలని అన్నారు.
ప్రతి అధికారి ముందస్తు షెడ్యూల్ నిర్దేశించుకొని ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలు చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలలో జాబితాలో క్రింద నుంచి ఉన్న ఐదు మండలాలు వచ్చే సమావేశం నాటికి ఇంప్రూవ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు.
ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నెల రోజుల లోపు 100 శాతం తప్పనిసరిగా ఆధార్ కార్డు, అపార్, కుల ధృవీకరణ పత్రం, బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, దీనికి అనుగుణంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, మండలాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.
3 నుంచి 6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు నేర్పే అంశాలు జీవితాంతం చాలా ఉపయోగపడతాయని చాలా స్టడీస్ చెప్తున్నాయని అన్నారు. ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో 28 అంగన్వాడీ కేంద్రాలను ప్రి ప్రైమరీ విద్య వ్యవస్థ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందని, దసరా సెలవులో అవసరమైన మరమ్మత్తు పనులు పూర్తి చేసిన తర్వాత పండుగ వాతావరణంలో ప్రీ ప్రైమరీ విద్యాసంస్థలను ప్రారంభోత్సవం చేయాలని అన్నారు.
ప్రాథమిక పాఠశాలల్లో నియమించే ఆయాల ఎంపిక పారదర్శకంగా జరగాలని అన్నారు. వర్క్ అడ్జస్ట్ మెంట్ ప్రకారం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయులు సంబంధిత పాఠశాలలో తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మరమ్మత్తుకు గురైన కంప్యూటర్ లను బాగు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.
పీఎం పోషన్ మధ్యాహ్న భోజనం పథకం క్రింద ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు.
జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్న భోజనం పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 4 హౌస్ గా విభజించి వారి మధ్య క్రీడల్లో మంచి ఆరోగ్యకరమైన పోటీ ఉండేలా చూడాలని అన్నారు.
పాఠశాలలకు చేరిన రెండవ జత ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ వివరాలు ఆన్లైన్ లో అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి నాటికి వంద శాతం డైట్ భవనం నిర్మాణ పూర్తి చేయాలని అన్నారు. 20 భవిత సెంటర్ లలో చేపట్టిన మరమ్మత్తు పనులు అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలని, ఈ పనులను మండల విద్యాశాఖ అధికారులు దగ్గర ఉండి పనులు చేయించాలని అన్నారు.
దసరా సెలవుల తర్వాత %జుజవతీఎ ఎష్ట్రఅశ్రీఃఎ =ఘుం౦% పేరిట 30 రోజుల పాటు ప్రత్యేక క్యాంపెయిన్ చేపట్టాలని, 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ స్కిల్ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.
ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, మండల నోడల్ అధికారులు, సి.ఆర్.పి.లు, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# ఉపమాక వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం.


శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం, ఉపమాక అగ్రహారం





**నక్కపల్లి సికె న్యూస్ ప్రతినిధి** అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు మంగళవారం ముహూర్తమును అనుసరించి ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ఉత్సవ కావిడితో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు లాంచనంగా ప్రారంభం అవుతాయని దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు.
23వ తేదీ మంగళవారం నుండి అక్టోబర్ 2 వరకు పది రోజులు పాటు తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలకు సంబంధించి వివరాలను తెలియజేశారు.
మంగళవారం ఉదయం ఉత్సవ కావిడి తో గ్రామ తిరువీధి సేవ సాయంత్రం 6 గంటలకు ఆలయంలో విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనము సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకీలో అదిష్ఠింప చేసి మృత్స్యగ్రహణ (పుట్టమన్ను) సేవతో గ్రామ తిరువీధి సేవ రాత్రి అశ్వ వాహనంపై ఉభయనాంచారులతో కూడిన శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను అధిష్టింప చేసి గ్రామ తిరువీధి సేవ అనంతరం నిత్య సేవాకాలములు ప్రసాద నివేదనలు, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ గోష్టి తాత్కాలిక యాగశాలలో విశేష హెూమాలు చతుస్థాన అర్చనలతో మొదటి రోజు కార్యక్రమాలు పూర్తి అవుతాయి.
24వ తేదీ బుధవారం ఉదయం బేరి పూజ పెద్ద పల్లకిలో స్వామివారి తిరువీధి సేవతో మాడవీధులలో అష్టదిక్పాలకుల ఆవాహన ఉదయం 11:30 గంటలకు ఆలయంలో ధ్వజారోహణ నిర్వహిస్తారు. రాత్రి శేష తల్ప వాహనంపై స్వామివారి తెలివిది సేవ జరుగుతుంది.
25 వ తేదీ గురువారం నాడు ఉదయం రాజాధిరాజ వాహనము పైన రాత్రి హంస వాహనము పైన స్వామివారి తిరువీధి సేవ జరుగుతుంది.
26వ తేదీ శుక్రవారం ఉదయం సప్పరం వాహనము పైన రాత్రి పెద్ద పల్లకి వాహనం పైన స్వామి వారి తిరువీధి సేవలు జరుగుతాయి.
27వ తేదీ శనివారం ఉదయం ఆంజనేయ వాహనము పైన రాత్రి లక్క గరుడ వాహనము పైన స్వామివారి తిరువీధి సేవలు నిర్వహిస్తారు.
28వ తేదీ ఆదివారం ఉదయం సప్పరం వాహనము పైన రాత్రి రాజాధిరాజ వాహనము పైన స్వామివారి తిరిగి సేవలో జరుగుతాయి.
29వ తేదీ సోమవారం సాయంత్రం విశేషంగా గరుడవాహన సేవతో వసంతోత్సవ కార్యక్రమం జరుగుతుంది.
30వ తేదీ మంగళవారం రాత్రి రథోత్సవ కార్యక్రమంలో భాగంగా పుణ్యకోటి వాహనము పై స్వామివారి తిరువీధి సేవ జరుగుతుంది.
ఒకటవ తేదీ బుధవారం సాయంత్రం మృగ వేట కార్యక్రమంలో భాగంగా స్వామివారిని బంధుర సరస్సు ( పుష్కరిణి) వద్దకు తీసుకుని వెళ్లి మృగ వేట కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం గజ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ నిర్వహిస్తారు.
రెండవ తేదీ గురువారం ఉదయం సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో అధిష్టింపజేసి గ్రామ బలి విసర్జనలు పూర్తి చేసిన తర్వాత ఆలయంలో గల తాత్కాలిక యాగశాలలో మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.
అనంతరం వినోదోత్సవము లక్ష్మీ సంవాదము కంకణ విసర్జనలు అనంతరం స్వామివారి పుష్కరిణిలో శ్రీ సుదర్శన పెరుమాళ్ వారితో చక్రవారి స్నానము (అవబృథం) అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజన సేవా కార్యక్రమం (అభిషేకం) విశేష ప్రసాద నివేదనలు నీరాజనా మంత్రపుష్పములు తీర్థ గోష్టి ప్రసాద వినియోగము నిర్వహిస్తారు.
సాయంత్రం ఆలయంలో గల అష్టదిక్పాలకు బలి విసర్జన ధ్వజ అవరోహణ కార్యక్రమము స్వామివారి ఆస్థాన మండపంలో ద్వాదశ తిరువారాధన, విశేష ప్రసాద నివేదనలు నీరాజన మంత్రం పుష్పములు తీర్థ గోష్టి ప్రసాదం వినియోగము నిర్వహిస్తారు.
అనంతరం రాత్రి పవళింప సేవ నిర్వహించడంతో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు పూర్తవుతాయి.
బ్రహ్మోత్సవాల సందర్భంగా 24వ తేదీ రాత్రి నుండి అక్టోబరు రెండవ తేదీ ఉదయం వరకు శ్రీ సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో వేంచేపు చేసి గ్రామ బలిహరణలు నిర్వహించడం జరుగుతుంది.
శరన్నవరాత్రి మహెూత్సవములు సందర్భముగా పది రోజులు పాటు సాయంత్రం 6 గంటలకు గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద లక్ష్మీ సహస్ర కుంకుమ పూజలు నిర్వహించబడతాయి.
స్వామివారి ఉత్సవములకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిర్లు మంచినీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు పూర్తి చేశారు.



## 10 ఏండ్ల కుటుంబ పాలన పోవడానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సుదీర్ఘ పోరాటం....

- వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి ఆదిత్య




**పెబ్బేర్ సెప్టెంబర్ /23 (సి కే న్యూస్)**10 ఏండ్ల కుటుంబ పాలన పోవడానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సుదీర్ఘ పోరాటం చేసిందని వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి ఆదిత్య అన్నారు.పెబ్బేరు మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మంగళవారం వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి ఆదిత్య ప్రారంభించారు.ఈ సందర్భంగా వాకిటి ఆదిత్య మాట్లాడుతూ...రాష్ట్రంలో గత 10 ఏండ్ల కుటుంబ పాలన పోవడానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సుదీర్ఘ పోరాటం చేశారన్నారు.రాష్ట్రంలో స్వేచ్ఛాయుత ప్రజాపాలనకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అతి తక్కువ కాలంలోనే అభివృద్ధి పనులు విజయవంతంగా అమలుపరుస్తుందని ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా అవలంబిస్తుందని చెప్పారు.గత 10 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను గుర్తించి అవకాశం కల్పిస్తామన్నారు. కార్యకర్తలు లేనిదే పార్టీలు లేవన్నారు. తెలంగాణ మాదిరిగా కేంద్రంలో పదేళ్ల పాలనను ప్రజలు మార్పు కోరుతున్నారన్నారు.రాజకీయాల్లో కార్యకర్తలు,యువత పాత్ర ఎంతో గొప్పదన్నారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు దివాకర్,ప్రధాన కార్యదర్శి సూగుర్ శివ,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు గాంధీ,మణిదీప్,పెబ్బేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్,వైస్ ప్రెసిడెంట్ అనిల్,సోషల్ మీడియా కన్వీనర్ ప్రకాష్,శ్రీరంగాపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, సొప్పరి రమేష్,వినోద్,శ్రీరామ్,వరప్రసాద్,నరేష్,పురుషోత్తం,ప్రవీణ్,ఇమ్రాన్ మరియు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి

సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),సెప్టెంబర్ 23,**రాష్ట ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. . రాష్ట ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ దరఖాస్తులు చేసుకొని , కార్యాలయాల్లో కొత్త పెన్షన్ల మంజూరు కోసం వేలాది మంది అర్హులైన వృద్ధులు వితంతువులు,వికలాంగులు దరఖాస్తులు చేసుకొని ఎదురుచూస్తున్నారని అన్నారు.అనేకమంది వితంతువులు ఏ ఆసరా లేక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేస్తుందని ఆశతో ఎదురు చూస్తుంటే రెండేళ్లు కావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ గురించి మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో పెన్షన్ పెంచుతామని ఇచ్చిన హామీ మేరకు ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చక ఓటమి పొందారని వారిలా కాకుండా అర్హులైన నిరుపేదలకు తక్షణమే కాంగ్రెస్ పార్టీ కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు నీ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరుపల లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## రిలే నిరాహార దీక్ష చేపట్టిన ఇల్లందు బార్ అసోసియేషన్.



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),సెప్టెంబర్ 23,** ఇటీవల కాలంలో తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో న్యాయవాదులపై దాడులు పరిపాటిగా మారాయి.అనునిత్యం కక్షిదారుల కొరకు మరియు వివిధ వర్గాల ప్రజల కోసం పాటుపడే న్యాయవాదులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో న్యాయవాద రక్షణ చట్టాన్ని తక్షణమే అమల్లోకి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ పిలుపుమేరకు మంగళవారం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టినారు. మున్ముందు న్యాయవాదులపై దాడులకు పాల్పడితే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ఈ సందర్భంగా తెలిపినారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాద రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు ఎస్ .వెంకటేశ్వర్లు ఎన్ .మల్లికార్జునరావు, పి. బాలకృష్ణ ,ఎస్. వెంకట నరసయ్య, పి. వెంకట నరసయ్య మామిడి సత్య ప్రకాష్ ,పైల జయప్రకాష్ , పి అనిల్ కుమార్, సిహెచ్ నవీన్ కుమార్, పి. ధనుంజయ్ రావు పాల్గొన్నారు వీరికి పట్టణంలో వివిధ పార్టీ నాయకులు సంఘీభావం తెలిపినారు.

# దీపిక ఇక డేట్ అయిపోయిన హీరోలకే సూటబుల్



దీపిక పదుకొనే బ్యాక్ టు బ్యాక్ బిగ్ బ్లోని ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ప్రభాస్ సరసన వరుసగా రెండు పాన్ ఇండియా సినిమాల్లో అవకాశం వస్తే, ఆ రెండిటినీ తన అవివేకంతో కోల్పోయిందని చాలా మంది క్రిటిసైజ్ చేస్తున్నారు. ప్రెజెంట్ ఇండస్ట్రీలో ట్రెండింగ్ డైరెక్టర్లుగా పాపులరైన సందీప్ రెడ్డి వంగా, నాగ్ అశ్విన్ లతో కలిసి పని చేసే అవకాశాన్ని కాలరాసుకుంది. ఆ రెండు క్రేజీ ప్రాజెక్టుల నుంచి వైదొలగడమే గాక, తాను తన 18 ఏళ్ల కెరీర్ లో ఒకే హీరోతో ఆరు సార్లు కలిసి పని చేసాను! అంటూ చాలా అమాయకంగా షారూఖ్ పేరును సూచించింది. ఖాన్ నటిస్తున్న కింగ్ సెట్స్ లో చేరినట్టు కూడా వెల్లడించింది. -ఓం శాంతి ఓం-లో నటించినప్పుడు షారూఖ్ నేర్పించిన విద్య గురించి కూడా చాలా ఘనంగా చెప్పుకొచ్చింది. తన వ్యక్తిగత సౌకర్యానికి భంగం కలిగే విధంగా షూటింగులకు హాజరు కాలేనని తెగేసి చెప్పింది. అయితే దీనిపై చాలామంది కొంటె నెటిజనులు టైమింగ్ లీ పంచ్ లు వేస్తున్నారు. కింగ్ ఖాన్ వయసు కొన్ని దినాలు గడిస్తే 60కి చేరుకుంటుంది. షష్ఠిపూర్తికి చేరువవుతారు. ఆయన ఓల్డ్ స్కూల్ ని దీపిక ఫాలో అవుతోందని కొందరు సెటైర్లు వేస్తున్నారు. జమానా కాలంలో ఫార్ములాను ఇప్పటి జెన్ జెడ్ ట్రెండ్ కి అప్లయ్ చేయాలనుకుంటే నష్టపోయేది దీపిక మాత్రమేనని కూడా సూచిస్తున్నారు. 60 ప్లస్ ఖాన్ లతో అవకాశాల కోసం 40 ప్లస్ యువహీరోలతో అవకాశాల్ని కాదనుకోవడం సరికాదని సూచిస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ రెండు సినిమాల్లో 45 వయసు యువకుడైన ప్రభాస్ తో నటించే అవకాశం వస్తే, కాలదన్నుకోవడం అవివేకమని, రెండు సినిమాల రూపంలో ఏకంగా రూ.40 కోట్లు నష్టపోయిందని కూడా విశ్లేషిస్తున్నారు. ఈ నష్టం ఇక్కడితో ఆగిపోదు.. రెండు భారీ చిత్రాల నుంచి తొలగించారనే అపప్రద కారణంగా, ఇతర పెద్ద బ్యానర్లు కూడా అవకాశాలిచ్చేందుకు వెనకాడితే ఆ నష్టం 100 కోట్లు! అని కూడా విశ్లేషిస్తున్నారు. ప్రభాస్ మరోసారి దీపికను పిలిచి అవకాశం ఇవ్వగలడా? అనేది ఒక పెద్ద చిక్కు ప్రశ్న. ఎవరైనా నటి కన్ఫామ్ గా హిట్లు కొట్టే దర్శకులతో ట్రెండ్ లో ఉన్న హీరోతో క్రేజీ సినిమాల్లో నటించినప్పుడే బ్రాండ్ అండార్స్ మెంట్లలోను దూసుకుపోగలదు. ఆ రకంగా వాటికి కూడా గండి పడినట్టేనని కూడా అంచనా వేస్తున్నారు. అసలే కెరీర్ బ్యాడ్ ఫేజ్ లో ఉన్న ఈ సమయంలో దీపిక ఇలాంటి తప్పు చేయకూడదని కూడా సూచిస్తున్నారు.

## కావ్య థాపర్ టైమ్‌లెస్ ఎత్నిక్ స్టైల్‌తో ఆకట్టుకుంది



## శివంగి వర్మ తాజా స్నాప్‌లలో ఉష్ణోగ్రతను పెంచారు



# 2026 నుంచి మెగా కోడలు మళ్లీ బిజీ బిజీ!



మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లైన దగ్గర నుంచి సినిమాలకు దూరమైన సంగతి తెలిసిందే. కోడలిగా ఇంటి బాధ్యతలకే పరిమితమయ్యారు. పెళ్లైన తర్వాత %-%లీలావతి%-% సినిమాకు కమిట్ అయి పట్టా లెక్కించినా సీరియస్ గా ఆ ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. ఆ సినిమా ఇంకా ఆన్ సెట్స్ లోనే ఉంది. పెళ్లికి ముందు ఓ తమిళ సినిమా కు కమిట్ అయింది. ఆ సినిమా కూడా ఇంకా రిలీజ్ అవ్వలేదు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ కానుంది.

**కుటుంమంతా సంతోషంగా:**

మరి తాజా పరిణామాల నేపథ్యంలో మెగా కోడలు మళ్లీ సినిమాల్ని సీరియస్ గా తీసుకోతున్నారా? మును పటిలా బిజీ నటిగా మారే ప్రణాళిక సిద్ధం చేస్తున్నారా? అంటే అవుననే లీకులందుతున్నాయి. ఇటీవలే లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. దీంతో మెగా ఫ్యామిలీ ఫుల్ ఖుషీగా ఉంది. ఇల్లాంతా ఆడ పిల్లలతో నిండిపోయింది వారసుడు కావాలి అంటూ చిరంజీవి అన్న నేపథ్యంలో వరుణ్ తేజ్ కు కొడుకు పుట్టడంతో ఆయనెంతో సంతోషంగా ఉన్నారు. ఈ నేపథ్యంలో లావణ్య త్రిపాఠి మళ్లీ నటిగా బిజీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**సినిమాలతో మళ్లీ బిజీ:**

వచ్చే ఏడాది మిడ్ నుంచి మళ్లీ లావణ్య సీరియస్ గా కెరీర్ పై దృష్టి పెట్టే అవకాశం ఉందంటున్నారు. కొత్త సినిమాలతో జోరు పెంచాలని ఆమె కూడా ఆసక్తిగా ఉన్నట్లు వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం లావణ్య బాలింత కావడంతో విశ్రాంతిలో ఉన్నారు. కోలుకున్న అనంతరం మళ్లీ స్ట్రాంగ్ కంబ్యాక్ ఇచ్చే ఛాన్స్ ఉంది. ఈ మధ్య కాలంలో ఇండస్ట్రీలో పెళ్లికాని నటీమణులు కంటే పెళ్లైన నటులకే ఎక్కువ డిమాండ్ కనిపిస్తోంది. వరుసగా స్టార్ హీరోలతో అవకాశాలు అందుకునే వారు వారే.

**రెండు ప్రయాణాలు సాఫీగా:**

పారితోషికం కూడా రెట్టింపు అందు కుంటున్నారు. ఈ నేపథ్యంలో లావణ్య కూడా కంబ్యాక్ అవ్వడానికి అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రోఫెషనల్ గా మెగా ఫ్యామిలీ ఎలాంటి అడ్డంకి చెప్పదు.
కావాల్సినంత స్వేచ్ఛ కల్పిస్తున్నారు. ఇప్పటికే నిహారిక కూడా సినిమాలతో యాక్టివ్ అయిన సంగతి తెలిసిందే. చిరంజీవి పెద్ద కుమార్తె సుస్మిత ఇంతకాలం మీడియా కంట కనిపించడం తక్కువైనా? నిర్మాతగా మారిన నేపథ్యంలో సుస్మిత కూడా నెట్టింట వైరల్ అవుతున్నారు. ఇలా మెగా ఫ్యామిలీ నుంచి ఇద్దరు ప్రోపెషనల్ - పర్సనల్ కెరీన్ ని బ్యాలెన్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో లావణ్య త్రిపాఠి కూడా స్ట్రాంగ్ కంబ్యాక్ ఇచ్చే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి.